




GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 106 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 29 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





### మంత్రి పొంగులేటినీ వదిలిపెట్టని

# కొండా మురళి

## క్రమశిక్షణా కమిటీ షాకయ్యేలా లేఖ

**తెలంగాణ బ్యూరో, జూన్ 28, సమయజ్యోతి:**

కొండ మురళి వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంపైన శనివారం గాంధీభవన్లో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమావేశమైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ముందు హాజరైన కొండా మురళి ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇస్తారని ఆయనపైన పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని అనుమానిస్తున్న తరుణంలో డిసిప్లినరీ కమిటీ ముందు కొండ మురళి జిల్లా పార్టీ నేతలకు రివర్స్ కౌంటర్ ఇచ్చారు.

మిగతా 2 లో



### ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు


# ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదు

### మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ బ్యూరో, జూన్ 28, సమయజ్యోతి:**

తెలంగాణలో ఆరాచకత్వం పెట్రేగిపోతుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి లాంటి నేతలు ఈ రాష్ట్రాన్ని నడిపిస్తుంటే, అబద్ధాలు, దుష్ప్రచారం అంశాలుగా సమాజంలో రోజువారి సాధారణ అంశాలుగా మారిపోతాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదని సూచించారు. శాంతియుతంగా ఉండాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అబద్ధాలకు, అసందర్భ ప్రేలాపనలకు, మీడియా ముసుగులో చేసే నీచపు రాజకీయాలకు కూడా అస్సలు తావుండకూడదని సూచించారు. ఈనాటి దిగజారుడు రాజకీయాల్లో అన్ని మెయిన్ స్ట్రీమ్‌కి

మిగతా 2 లో



### తెలంగాణ బీజేపీ అధ్యక్ష పీఠం రేసులో ఉన్నది వీరే.. దాదాపు ఖరారు..

**తెలంగాణ బ్యూరో, జూన్ 28, సమయజ్యోతి:**

తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడంపై భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం దృష్టి సారించింది. స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలను ఎవరికి అప్పగించాలనే విషయంపై దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. ఫైర్ బ్రాండ్ ముద్ర ఉన్న బలమైన నాయకుడి చేతికి బీజేపీ తెలంగాణ రాష్ట్రశాఖ పగ్గాలు అందడం ఖాయంగా కనిపిస్తోంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతు పుష్కలంగా ఉన్న నాయకుల పేర్లను షార్ట్ లిస్ట్ చేసినట్లు చెబుతున్నారు. సామాజిక వర్గ సమీకరణాలను సైతం దీనికి ప్రాతిపదికగా తీసుకున్నట్లు తెలుస్తోంది.

2 లో



### ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి

# పురస్కారం

**న్యూఢిల్లీ, జూన్28 (సమయజ్యోతి):**

విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన సభ నేపథ్యంలోనే జైన అత్యున్నత మండలి ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారంఅందించారు. ధర్మనిబద్ధతత పాటించే పాలకులకు , ధర్మ పరిరక్ష ణ సంకల్పం కల్గిన వారికి ఈ బిరుదు ప్రసాదించడం జరుగుతుంది. ఈ విశిష్ట పురస్కారానికి తాను అర్హుడినని తాను భావించడం లేదని, అయితే సాధువులు బహుకరించే లేదని, అయితే సాధువులు బహుకరించే వాటిని దివ్యప్రసాదంగా స్వీకరించడం భారతీయ సంస్కృతి, ఈ క్రమంలోనే ఈ గౌరవాన్ని తాను ప్రసాదంగా తీసుకుంటున్నానని తెలిపారు. జైన సాధు మహారాజు జయంతి ఉత్సవాలను కేంద్ర సాంస్కృతికమంత్రిత్వశాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు సంయుక్తంగా నిర్వహించాయి.



### పూరి రథయాత్రలో

# తొక్కిసలాట

## వందలాది మందికి తీవ్ర గాయాలు

### వివిధ ఆస్పత్రుల్లో వారికి-చికిత్స

**భువనేశ్వర్,జూన్28సమయజ్యోతి:**

ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు.

2 లో



### 2029లో నియోజకవర్గాల

# పునర్విభజన





- జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే
- పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం
- పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:**

2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు.



### నేడు తెలంగాణలో అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఇలా

**తెలంగాణ బ్యూరో, జూన్ 28, సమయజ్యోతి:**

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నేడు ఆదివారం నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. అమిత్ షా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

మిగతా 2 లో

## 3 నెలల రేషన్.. మరో రెండు రోజులే గడువు.. కొత్త రేషన్ కార్డుదారులకు నిరాశ..!!

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో జూన్ 28 సమయజ్యోతి:**

రాష్ట్రంలో 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 92.18 శాతం మందికి రేషన్ సరఫరా పూర్తయింది. 5.27 లక్షల టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేసినట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్దారులకు డీలర్లు బియ్యం ఇస్తారు. వర్షాకాలం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు జూన్తో పాటు జులై, ఆగస్టు రేషన్ ను కూడా ఈ నెలలోనే ఇస్తున్నారు. 3 నెలల రేషన్ పంపిణీ గడువు ఈ నెల 30తో ముగియనుంది. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు తీసుకోని వారు ఉంటే ఎల్లుండి వరకు రేషన్ షాపులకు వెళ్లి తీసుకోవచ్చు. 30వ తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంచాలని పౌరసరఫరాల శాఖ ఆదేశించింది. అటు విడతల వారీగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. పాత కార్డుల్లోనూ కుటుంబ సభ్యుల పేర్లను చేరుస్తోంది. ఈ క్రమంలోనే జూన్లో కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన వారు.. రేషనాపులకు వెళ్లగా అక్కడ వారికి నిరాశే ఎదురవుతోంది. కొత్తగా కార్డులు మంజూరైన వారికి సెప్టెంబర్ నెలలోనే బియ్యం వస్తాయని రేషన్ డీలర్లు చెబుతుండటంతో వారు నిరాశగా వెనుదిరుగుతున్నారు.




## పూరి రథయాత్రలో తొక్కిసలాట

మొదటిపేజీ తరువాయి

వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. ÷-షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## నేడు తెలంగాణలో అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఇలా

మొదటిపేజీ తరువాయి

ఆదివారం ఉదయం 11:25లకు గుజరాత్లోని అహ్మదాబాద్ ఎయిర్పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట ఎయిర్పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్నగర్లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంటేశ్వర్ క్రాస్ రోడ్లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2:45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు.

## ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి

తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఆయన మిత్రులకే ఈ పాపమని విమర్శించారు. బిఆర్ఎస్ సోదర, సోదరీమణులు అందరూ ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్పై ముఖ్యమంత్రి, ఆయన అనుచరగణం చేస్తున్న బురదల్లే కుట్రపూరిత కార్యక్రమంపై చట్టబద్ధమైన ప్రక్రియను నమ్మి ముందుకు సాగుదామని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీపైన శ్రేణులకు ఉన్న ప్రేమను, నిబద్ధతను తాను పూర్తిగా అర్థం చేసుకోగలనని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. అదే విధంగా పార్టీపై, నాయకులపై జరుగుతున్న దుష్ప్రచారంపై మీలో ఉన్న ఆవేదనను కూడా తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఈ విషయాల్లో న్యాయస్థానాలను ఆశ్రయిద్దామని సూచించారు. ఈ సిగ్గుమాలిన బురదజల్లే రాజకీయాలకు మనం చట్టబద్ధంగా సమాధానం ఇవ్వాలని చెప్పారు. మనం అందరం ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపై, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, మోసాలపై ప్రశ్నించడంపైనే దృష్టి సారించాలని మాజీమంత్రి కేటీఆర్ కోరారు.

## తెలంగాణ బీజేపీ అధ్యక్ష పీఠం రేసులో ఉన్నది వీరే.. దాదాపు ఖరారు..

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం తెలంగాణ బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన వారసుడిని పార్టీ ఎంపిక చేయాల్సి ఉంది. దీనికోసం సీనియర్ నేతల పేర్లను పరిశీలనలోకి తీసుకుంది. ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, చింతల రామచంద్రారెడ్డి, మురళీధర్ రావు పేర్లు వినిపిస్తోన్నాయి. మహిళను పార్టీ అధ్యక్షురాలిగా చేయాలనుకుంటే మహబూబ్ నగర్ లోక్ సభ సభ్యురాలు డీకే అరుణకు ఆ అవకాశం దక్కుతుందని సమాచారం. రామచంద్రరావుతో పాటు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ ఈ పదవి కోసం ఫ్రంట్ రన్నర్లుగా నిలిచారు. మహిళా నాయకత్వం వైపు మొగ్గు చూపితే డీకే అరుణను ఖరారు చేయవచ్చని అంటున్నారు. జులై మొదటి వారంలో తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై ప్రకటన ఉండొచ్చని తెలుస్తోంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడి పేరును ఖరారు చేస్తారని చెబుతున్నారు. అనుభవం ఉన్న వారికి పార్టీ పగ్గాలను ఇవ్వాలనుకుంటే ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డిని కొనసాగించడం లేదా మళ్లీ బండి సంజయ్ కు ఆ హోదాను అప్పగించడం బీజేపీ అధిష్ఠానం ముందు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు. కిషన్ రెడ్డి అదే పదవిలో కొనసాగడానికి పెద్దగా ఇష్టపడట్లేదనే ప్రచారం ఉంది. కొత్త వారిని ఎంపిక చేయాలనుకుంటే ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, రాంచందర్ రావు లేదా డీకే అరుణల్లో ఒకరిని పార్టీ అధ్యక్ష పీఠం వరిస్తుంది. ఈ నలుగురిలో కూడా ఆర్ఎస్ఎస్ మద్దతు ఉన్న వారిని ఎంపిక చేయడానికే పార్టీ అగ్రనాయకత్వం మొగ్గు చూపుతుది. ఆ పరిస్థితే వస్తే ధర్మపురి అరవింద్, రాంచందర్ రావులల్లో ఒకరి పేరు ఖరారవుతుంది.

మొదటిపేజీ తరువాయి

## 2029లో నియోజకవర్గాల పునర్విభజన

కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ. 182.72 కోట్ల వ్యయంతో గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్జి ఎలక్ట్రిక్ వెర్షన్లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్బాబును ఇన్చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం. నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రనికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం.

## మంత్రి పొంగులేటినీ వదిలిపెట్టని కొండా మురళి

మొదటిపేజీ తరువాయి

**మంత్రి పొంగులేటిపై కొండా మురళి హాట్ కామెంట్స్**

వరంగల్లోని కీలకనేతలపైన, వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపైన కొండా మురళి తీవ్రఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఇచ్చిన లేఖ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డిపైన అలాగే వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపైన ఆయన హాట్ కామెంట్స్ చేశారు.

**నాడు నియోజకవర్గాల పునర్విభజనలో తనదే కీలక పాత్ర**

కొండా మురళి క్రమశిక్షణ కమిటీకి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన నియోజకవర్గాల పునర్ విభజన ప్రక్రియలో వరంగల్ కు సంబంధించిన వ్యవహారాన్ని నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనకు అప్పగించగా వరంగల్ జిల్లాకు సంబంధించి రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించేలా నియోజకవర్గాల పునర్విభజన చేయడంలో తనది కీలక పాత్ర అని ఆయన పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి సురేఖపై కక్ష సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్విభజన ప్రకారం అప్పటి కాంగ్రెస్ సీనియర్ నేత రామ సహాయం సురేందర్ రెడ్డి సీటు కోల్పోయారని కక్షతో ప్రస్తుతం ఆయన అల్లుడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సతీమణి కొండా సురేఖ మీద కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని తాజా పరిణామాలతో అర్థమవుతుందని కొండా మురళి పేర్కొన్నారు. ఇక వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యను వెంటబెట్టుకొని వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో తిరుగుతున్నాడన్నారు.

**సారయ్య, వేంనరేందర్ రెడ్డిపై కొండా ఆరోపణ**

బసవరాజు సారయ్య సురేఖ మీద పోటీ చేసి ఓడిపోయారని కొండా మురళి పేర్కొన్నారు. ఇక ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కూడా రామ సహాయం సురేందర్ రెడ్డికి ప్రధాన శిష్యుడు, ఆయన కూడా తమకు వ్యతిరేకంగానే పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ కు చెందిన నాయకులని గతంలో ఆయన కొండ సురేఖ మీద పోటీ చేసి ఓడిపోయారని పేర్కొన్నారు.

**కొండా దంపతుల పవర్ చెప్పిన మురళి**

ఇక డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇప్పటివరకు వరకు ఒక ఎలక్షన్ లో కూడా గెలవలేదని, ఆమె తమ డీసీసీ ప్రెసిడెంట్ అని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాస్ లీడర్ గా ఉన్న తాము ఎన్నికల్లో గెలిచామని, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారినప్పుడు 26 మంది కార్పొరేటర్లు తమతో పాటు వచ్చారని అది కొండా మురళి, కొండా సురేఖ దంపతుల పవర్ అని మురళి పేర్కొన్నారు. కేఆర్ నాగరాజు, మంత్రి సీతక్కతో సంబంధాలపై కొండా మురళి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో తమకు సత్సంబంధాలు ఉన్నాయని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు మద్దతు తెలిపినప్పటికీ ప్రస్తుతం ఆయన తమకు వ్యతిరేకంగా ఇతర నాయకులతో కలిసి పనిచేస్తున్నారని, అయినప్పటికీ ఆయనతో మంచి సంబంధాలే ఉన్నాయన్నారు. సీతక్కతో ఎటువంటి ఇబ్బంది లేదని, కావాలని సోషల్ మీడియాలో ఆమెతో గ్యాప్ ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారన్నారు.

**పరకాల, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యేలపై ఆరోపణలు**

ఇక పరకాల రేవూరి ప్రకాష్ రెడ్డిని ఎన్నికల సమయంలో మద్దతు ఇచ్చి నిలబెడితే, గెలిపిస్తే తమకు వ్యతిరేకంగా రాజకీయాలు చేస్తున్నారని, రెచ్చగొట్టే ధోరణితో ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. వరంగల్ వెస్ట్ నాయిని రాజేందర్ రెడ్డి తనకి సంబంధంలేని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎంజీఎం ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి మా అధికార పరిధిలోకి చొచ్చుకొని రావడం సహేతుకం కాదు కదా అంటూ ప్రశ్నించారు.

**కడియం శ్రీహరిపై ఆరోపణలు**

స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బిఆర్ఎస్ నుండి వచ్చి స్థానిక కాంగ్రెస్ పార్టీనేత ఇందిరను ఇబ్బంది పెడుతున్నారని, అయినప్పటికీ ఆయన నియోజకవర్గంలో ఇన్వాల్వ్ కావడం లేదని, కడియం శ్రీహరి కావాలని చాలామందిని వేధిస్తున్నాడని పేర్కొన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ఎదురు నిలిచి పోరాడింది కాబట్టి ఆమెకు సపోర్ట్ చేసి అన్ని విధాలుగా నిలిచి మద్దతు ఇచ్చామని, ఆమెతో తమకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ప్రజా ప్రతినిధులతో సంబంధాలపై లేఖలో వివరణ ఇచ్చిన కొండా మురళి డోర్నకల్ ఎమ్మెల్యే నాయక్ నియోజకవర్గంలో తమకు పెద్దగా పట్టులేదని కానీ తమకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని, అక్కడ వాళ్ళు ఎవరైనా వచ్చి పనులు చేసి పెట్టమంటే చేసి పెడుతున్నామన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధులతో తమ సంబంధాలపై తమ లేఖలో కొండా మురళి చాలా స్పష్టంగా పేర్కొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

### సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### సాంస్కృతిక కార్యక్రమాలు, పురస్కార ప్రదానోత్సవం

**హైదరాబాద్, జూన్ 28, 2025:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, హైదరాబాద్లోని సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్లో ఘనమైన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన పలువురు ప్రముఖులు, కళాకారులు, ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు హనుమంత్ రావు, బీసీ కమిషన్ ఛైర్మన్ బి.ఎస్. రాములు, బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు, టీఆర్టియు వ్యవస్థాపకులు కూరోజు దేవేందర్, ఫౌండేషన్ అధ్యక్షులు మీనగ గోపి బోయ్, ఉపాధ్యక్షురాలు రజనీ దాసరి, సీఈఓ పరమేశ్వరి తదితరులు హాజరయ్యారు. సభలో ప్రసంగించిన హనుమంత్ రావు, బి.ఎస్. రాములు గార్లు గ్రామ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరువాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన, "ఆపరేషన్ సింధూర్" వంటి అంశాలపై కవిసమ్మేళనం నిర్వహించబడింది. ఇందులో పాల్గొన్న ప్రముఖ కవులు %-% విజయలక్ష్మి మల్కాని, ప్రమీలదేవి, సాజిదా సికిందర్, జ్యోతిర్మయి, సరోజ, డా. సత్యవతి తమ కవిత్వం ద్వారా రాష్ట్ర ప్రయోజనాలపై చక్కటి సందేశాలు ఇచ్చారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు అందించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ నృత్యకారులకు ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న 22 మంది ఉద్యమకారులకు "తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు -2025" లు ప్రదానం చేశారు. శాలువా, మెమెంటో మరియు బొకేలతో వీరిని సన్మానించారు.

**అవార్డు పొందిన ముఖ్యులు:**

1. బి.ఎస్. రాములు
2. కోల్ జనార్దన్
3. చెన్న రాములు
4. కూరోజు దేవేందర్
5. సుబ్బలక్ష్మి
6. దర్శనం దేవేందర్
7. టీవీ అశోక్
8. ఎన్. నాగమ్మ
9. వై. సాయన్న
10. ఎం.ఏ లతీఫ్
11. ఏలూరి శ్రీనివాసరావు
12. రాజారాం ప్రకాష్

**కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులు:**

1. విజయలక్ష్మి మల్కాని
2. ప్రమీలదేవి
3. సాజిదా సికిందర్
4. జ్యోతిర్మయి
5. సరోజ
6. డా. సత్యవతి

ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది పాల్గొన్నారు. వారందరికీ పేరు పేరున రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రజనీ దాసరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

చివరగా జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.





# నేడు కేంద్ర మంత్రి అమిత్ షా రాక భారీ బందోబస్తు ఏర్పాట్లు

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ఈనెల 29న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నిజామాబాద్ జిల్లాలో పర్యటన పోలీసు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకుంటు రాష్ట్రంలోని ప్రత్యేక బలగాలు 2 ఆక్టోపస్ టీమ్ లు, గ్రేహౌండ్స్ టీమ్లు, స్నైపర్ టీమ్స్ లతో పాటు, నిజామాబాద్ జిల్లాలోని స్పెషల్ పార్టీలు టీమ్స్, బి.డి టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్ కల్వర్టులు రోడ్లు మొదలగు ప్రదేశాలలో తనిఖీలు చేసి ఆయా ప్రాంతాలను అదుపులోకి తీసుకోవడం జరిగింది. గత వారం రోజుల నుండి అన్ని హెూటల్స్, రెస్టారెంటులు, రిసార్ట్లను తనిఖీలు నిర్వహించి, ముఖ్యఅతిథి పర్యటించే ప్రాతంలోని అన్ని చోట్ల ఇండ్లను తనిఖీలు నిర్వహించడం జరిగింది. అన్ని శాఖలతో సమన్వయం చేస్తు, 10 కి.మీ వరకు పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోనికి తీసుకోవడం జరిగింది. అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. చుట్టు ప్రక్కల ప్రతీ ఇంట్లో ఎవ్వరిని కొత్తవారిని రానివ్వవద్దని తెలియజేయడం జరిగింది. అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనపడితే వెంటనే డయల్ 100 లేదా మీ స్థానిక పోలీసులకు సమాచారం అందించగలరు. ఈ నేపథ్యంలో అదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మెదక్, సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది టి.ఎస్.ఎస్.పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరిగింది.
ఈ పర్యటన సందర్భంగా మొదటి నుండి చివరి వరకు దారి పొడవున సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు, బైనాక్యూలర్లతో పర్యవేక్షణ, పాత నేరస్తులపై నిఘా పటిష్ట పర్చడం జరిగింది. కావున ప్రజలందరూ ట్రాఫిక్ సిబ్బందికి మరియు బందోబస్తులో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి సహకరించగలరని పోలీస్ కమిషనర్ సూచించారు.

# మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి పరామర్శ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప అమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# బాధిత కుటుంబాలకు సునీల్ కుమార్ పరామర్శ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్, శనివారం మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వడ్డే నారాయణను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దస్తగిరిని, కంటి ఆపరేషన్ జరిగిన నాగేష్ ను పరామర్శించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తులం బంగారం పేరుతో మహిళలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన -ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూన్ 29 బజార్ హత్నూర్**

ఇచ్చొడ మండల కేంద్రంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ఇచ్చొడ మరియు సిరికొండ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పథకం ప్రకారమే రూ. 1,00,116/- చొప్పున 70 మందికి రూ. 7,008,120/- చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తులం బంగారం పేరుతో మహిళల ఓట్లు దండుకొని వారిని మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన విధానంలోనే లక్షతో సరిపెట్టారు కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీని మరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చొడ, సిరికొండ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఇండ్ల నిర్మాణానికి అటవీ శాఖ నుంచి అనుమతి ఇవ్వాలని

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి గూడు కల్పించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని పలు ఏజెన్సీ గ్రామాలలో ఆ ఇళ్ల నిర్మాణం జరగకుండా అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని లియువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డిలి అన్నారు. దీంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన స్థానిక అర్హులైన పేద ప్రజలకు కనీసం గూడు సౌకర్యం కూడా లేకుండా పోతుందన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ లక్ష్యానికి అడ్డుపడకుండా అర్హులైన పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే అవకాశం తో పాటు స్థానిక అటవీశాఖ అధికారులు వీటికి అడ్డుపడకుండా అనుమతివ్వాలని శనివారం లిజిల్లా అటవీశాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ నులి కలిసి వినతి పత్రం అందజేశారు. అయితే సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ పరిశీలించి పర్మిషన్లు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మేకల జితేందర్, అనుముల ఉదయ్ కిరణ్, యువజన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు రంజిత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.




# బోథ్ ప్రాథమిక పాఠశాల బాలికల లో మౌలిక సదుపాయాలు కల్పించలి

**సమయజ్యోతి న్యూస్ జూన్ 29 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రం లోని పరిషత్ ప్రాథమిక (బాలికల ) పాఠశాల. బోథ్ లో కురుస్తున్న వర్షాల కారణంగా గ్రౌండ్ బురద మయంగా మారి విద్యార్థినిలు తీవ్ర ఇబ్బుందులను ఎదురు కుంటున్నారు.
కాంపౌండ్ వాల్ లేక ఈ ప్రాంతం లో రాత్రి తాగుబోతుల కు అడ్డా గా మారి ప్రతీ ఉదయం సిగరెట్, బీడీ పీకలు, కళ్ళు సీసాలు దర్శనం ఇస్తున్నాయి. మూత్ర శాలలు, మరుగుదోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటం తో తీవ్ర ఇబ్బందులను ఎదురుకుంటున్నారు. పిచ్చి మొక్కలు, గడ్డీ సమస్య వల్ల పిల్లలు అభద్రత భావానికి గురి ఐ భయపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడి బాట కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయులు అందరూ తీవ్రంగా కృషి చేసి 50 (చదువు మానేసిన, మరియు ఇతర ప్రయివేట్ పాఠశాల విద్యార్థులను )విద్యార్థులను ఈ



బడిలో చేర్పించారు ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 147 కు చేరింది. పై విషయాలను, సీజనల్ వ్యాధుల గూర్చి ఎంపీడీఓ, ఈఓ సార్ ల దృష్టి కి తీసుకెళ్లగాఈ ఓ సందరి ్శంచి నీటి నిల్వ లేకుండా మరియు గడ్డి మందు కొట్టిస్థానని అలాగే పాఠశాల చుట్టూ తాత్కాలీకంగా ఫెన్సింగ్ వేయిస్తానని .సమాజిక కార్య కర్త జక్కుల వెంకటేష్ తెలిపారు

# చిన్న లోకారి లో ఇమ్మునైజెషన్, బొమ్మెత సుభాష్ ఆరోగ్య పర్యవేక్షకులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

అ%శీ%కోలి ఆసుపత్రి పరిధిలోనిమామిడి గూడ సబ్ సెంటర్ పరిధిలోని చిన్నలోకారి గ్రామములో అంగన్వాడీ సెంటర్ నందు చిన్నపిల్లలకు నెలసరి ఇమ్మునైజెషన్కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఆరోగ్య పరియవేక్షకులు బొమ్మెత సుభాష్, ఆరోగ్య సహాయకులు డి. ఇందు బాయి, నల్ల ఈశ్వర్ రెడ్డి, ఆశా సునీత, అంగన్వాడీ ఆయా నీలాబాయి, చిన్నపిల్లలు, బాలేంతాలు గ్రామప్రజలు పాల్గొన్నారు



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# బనకచర్ల... మరో కాళేశ్వరం..!


బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్దతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు.

# -భారతీయ గణాంకాల పితామహుడు ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ జయంతి

### నేడు జాతీయ గణాంక దినోత్సవం

గణాంక, ఆర్థిక ప్రణాళిక రంగాలలో ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 29వ తేదీని ఆయన జయంతికి అనుబంధంగా జాతీయ స్థాయిలో జరుపుకోవలసిన ప్రత్యేక దినాలుగా "గణాంక దినోత్సవం"గా ప్రకటిం చింది. సామాజిక-ఆర్థిక ప్రణాళిక మరియు విధాన రూపకల్పనలో గణాంక శాస్త్రం యొక్క పాత్ర మరియు ప్రాముఖ్యత గురించి ప్రొఫెసర్ (స్వర్గీయ) మహలనోబిస్ నుండి ప్రేరణ పొందడానికి ప్రత్యేకించి యువతరంలో ప్రజా అవగాహన కల్పించడం ఈ దినోత్సవం లక్ష్యం.. 'భారతీయ గణాంకాల పితామహుడు' ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ జూన్ 29, 1893 న పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) లో జన్మించారు. చిన్నతనం నుండి గణితం మరియు భౌతిక శాస్త్రాలపై ఆసక్తి కనబరిచారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో చదివిన తర్వాత, 1920లో భారతదేశానికి తిరిగి వచ్చి కలకత్తా విశ్వవిద్యాలయంలో బోధించడం ప్రారంభించారు. 1931లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించారు.

అతను స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి ప్రణాళికా సంఘంలో కీలక సభ్యుడు మరియు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత. మొదటి జాతీయ గణాంక దినోత్సవం జూన్ 29, 2006 న పాటించ బడింది. ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహల నోబిస్ జయంతిని పురస్కరించుకుని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ ఈ దినోత్సవం నిర్వహిస్తుంది. 29 జూన్ 2015న భారతదేశంలో సామాజిక




అభివృద్ధి నేపథ్యంతో 9వ జాతీయ గణాంకాల దినోత్సవం నిర్వహించారు. మహలనోబిస్ ఒక భారతీయ బెంగాలీ శాస్త్రవేత్త, అప్లైడ్ గణాంక శాస్త్రవేత్త. అతని గణాంక కొలత కోసం ఉత్తమ మహలనోబిస్ దూరం గుర్తించదగినది. బహుళ కోణాలలో కొలతల ఆధారంగా ఒక బిందువు మరియు పంపిణీ మధ్య దూరాన్ని కనుగొనడానికి సూత్రం ఉపయోగించ బడుతుంది. ఇది క్లస్టర్ విశ్లేషణ మరియు వర్గీకరణ రంగంలో విస్తృతంగా ఉపయో గించ బడుతుంది. సమగ్ర సామాజిక-ఆర్థిక గణాంకాలను అందించే లక్ష్యంతో, పిసి మహాలనోబిస్ 1950 లో జాతీయ నమూనా సర్వేను స్థాపించారు. దేశంలో గణాంక కార్యకలాపాలను సమన్వయం చేయడానికి కేంద్ర గణాంక సంస్థను కూడా ఏర్పాటు చేశారు. అతని ప్రధాన రచనలలో కొన్ని, పెద్ద ఎత్తున నమూనా సర్వేలను నిర్వహించడానికి పద్ధతుల పరిచయం. యాదృచ్ఛిక నమూనా పద్ధతులను ఉపయోగిం చడం ద్వారా ఎకరాలు మరియు పంట దిగుబడిని లెక్కించిన ఘనత ఆయనది. పిసి మహాలనోబిస్ ఒక గణాంక పద్ధతిని కూడా రూపొందించారు, ఇది వివిధ సమూహాల ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితిని పోల్చడానికి ఉపయోగ పడుతుంది. పిసి మహాలనోబిస్ వరద నియంత్రణ ప్రణాళికకు గణాం కాలను వర్తింపజే యడంలో ముందు న్నారు. భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడంలో ఆయన చేసిన కృషి చాలా ముఖ్యమైనది. రెండవ పంచవర్ష ప్రణాళికలో, ఆయన భారీ పరిశ్రమలకు ప్రాధాన్యతనిస్తూ ఒక నమూనాను రూపొందించారు. ఈ నమూనా భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణించబడుతుంది.

మహల నోబిస్ 1972 జూన్ 28న మరణించారు, కానీ ఆయన చేసిన కృషి నేటికీ భారతదేశ ఆర్థికాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తోంది

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

# ఆషాఢమాసంలో గోరింటాకు ఎందుకు పెట్టుకోవాలో తెలుసా...

ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు గోరింటాకు గుర్తుకు వస్తుంది. ఆషాఢం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరమంటూ పెద్దలు చెపుతూ ఉంటారు.

**ఎందుకంటే**

జ్యేష్ఠ మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాఢం నాటికి ఊపందుకుంటాయి. అలా తరచూ వర్షపు నీటిలో నానక తప్పదు. ఇక పొలం పనులు చేసుకునేవారు , ఏరు దాటాల్సి వచ్చేవారు... ఈ కాలంలో కాళ్లూ , చేతులను తడపకుండా రోజుని దాటలేరు. అలాంటి సమయంలో చర్మవ్యాధులు రావడం , గోళ్లు దెబ్బతినడం సహజం. గోరింటాకు ఈ ఉపద్రవాన్ని కొన్ని రోజుల పాటు ఆపుతుంది. ఆషాఢమాసం నాటికి గోరింట చెట్టు లేత ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. ఆ సమయంలో గోరింటను కోయడం వల్ల చెట్టుకి ఏమంత హాని కలుగదు. పైగా లేత ఆకులతో చేతులు ఎర్రగా పండుతాయి.

ఆషాఢం నాటికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. వాతావరణంలో అకస్మాత్తుగా వచ్చే ఈ మార్పు వల్ల శరీరంలో కఫసంబంధమైన దోషాలు ఏర్పడతాయి. గోరింటాకుకి ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. అలా బయట వాతావరణానికి అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరిచి దోషాలబారిన పడకుండా చేస్తుంది గోరింట.



ఆషాఢంలో కొత్త పెళ్లి కూతుళ్లు తమ పుట్టింటికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింట , వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తుచేస్తుంది. పుట్టింట ఉన్న మనసు , మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది. వేళ్లకి గోరింట పెట్టుకోవడం వల్ల కంటికి నదరుగానే కాకుండా గోళ్లు పెళుసుబారిపోకుండా , గోరుచుట్టు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

ఆయుర్వేదం ప్రకారం గోరింటి ఆకులే కాదు పూలు , వేళ్లు , బెరడు , విత్తనాలు... అన్నీ ఔషధయుక్తాలే ! గోరింట పొడిని మందుగా తీసుకోవడం , గోరింటతో కాచిన నూనెని వాడటం మన పెద్దల చిట్కావైద్యంలో ఉన్నదే ! కేవలం ఆషాఢంలోనే కాదు... అట్లతద్దినాడూ , శుభకార్యాల సందర్భంలోనూ గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు సూచిస్తూ ఉంటారు. అలా ఏడాదికి కొన్నిసార్లైనా గోరింట అందించే ఆరోగ్యాన్ని అందుకోవాలన్నది పెద్దల ఉద్దేశం కావచ్చు.

ఆషాఢంలో గోరింట పెట్టుకోమన్నారు కదా అని చాలామంది ఎక్కడపడితే అక్కడ దొరికే కోన్ల మీద ఆధారపడుతూ ఉంటారు. గోరింట మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుంది. కానీ చాలా రకాల కోన్లలో , కృత్రిమంగా ఎరుపు రంగుని కలిగించే రసాయనాలు కలుపుతుంటారు. వీటివల్ల ఆరోగ్యం మాట అటుంచితే అలెర్జీలు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి ఆషాఢంలో పుష్కలంగా లభించే గోరింటాకుని వాడుకునేందుకే ప్రాధాన్యతని ఇవ్వాలి.

**కర్నే బాబురావు సామాజిక సేవకులు**

# జర్నలిస్టుల పరిస్థితి పై కార్యాచరణ చేపట్టాలి

- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ - గ్రామీణ జర్నలిస్టుల పరిస్థితికి అద్దం పడుతున్నాయని ఆవేదన
- పదిహేను రోజుల్లో నలుగురు జర్నలిస్టుల మృతి చెందడం బాధాకరమని వెల్లడి
- మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక, నూతన అధ్యక్షుడిగా పార్వతి సురేష్,ప్రధాన కార్యదర్శి గా బండి రవి

**కరీంనగర్ జూన్ 28 సమయజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితులు చాలా ఆవేదనకరంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ బాపోయారు. గడచిన 15 రోజుల్లోనే నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడటం ఆవేదనకరమని కూడా ఆయన చెప్పారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా శనివారం అయిన జిల్లా కేంద్రానికి వచ్చారు. స్థానిక సీ-4 ఛానల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరుణాకర్ మాట్లాడారు. పత్రిక, మీడియా చానల్స్ యాజమాన్యాల లక్ష్యాలు, వేధింపులకు తాళలేక మానసిక ఒత్తిళ్లకు లోనై జర్నలిస్టుల ముద్రవాతం మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆత్మహత్యలపై స్పందించి ప్రత్యేక కార్యచరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ విషయానికొస్తే జిల్లా కమిటీలు దాదాపు అన్ని మండలాలకు ప్రాతినిధ్యం తగ్గేలా చూస్తామనేని హామీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు మూడు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకొని అధికారికంగా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించను కరుణాకర్ వెల్లడించారు. కాగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పార్వతి రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు పరశురామ్, దుస్స శివప్రసాద్, ఈదునూరీ సారంగరావు ఆధ్వర్యంలో కమిటీ నియమించడం జరిగింది..

**నూతన జిల్లా కమిటీ ఇదే...**

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా పార్వతి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ రవి గౌడ్ ను ఎన్నుకోగా కమిటీ సలహాదారులుగా బీరం రవి, మట్టే రవీందర్ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా కనుకుంట్ల వెంకట రాజ్, అల్లంల కుమార స్వామి, మామిడాల రవీందర్, పినుమల్ల గట్టయ్య, కోశాధికారిగా డేగ ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులుగా కంది రాజేష్, కొల్లూరి తిరుపతిని ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటాం -మంత్రి జూపల్లి




**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూన్ 28.**

ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరిగిందని, దశలవారీగా ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో రైతు భరోసా పథకం 100 శాతం అమలైందని వెల్లడించారు. అలాగే, పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయనున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని ప్రభుత్వ పథకాలను అర్హులైన పేద ప్రజలందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వికలాంగుల సౌకర్యార్థం అలిమ్కో సంస్థ ద్వారా రూ. 1.21 కోట్లు విలువ చేసే ఉపకరణాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు చేపట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా ఈ విద్యా సంవత్సరంలో 2632 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారు. వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొత్తం 1,62,414 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రజల భూ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా దాదాపు 65 లక్షల మొక్కల నాటేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. అలాగే మహిళా సంఘాలకు రూ. 133 కోట్ల రుణాల చెక్ ను అందజేశారు. డ్రగ్స్, వైద్య ఆరోగ్యశాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. అలాగే దివ్యాంగులకు ట్రై సైకిళ్లు మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు కలెక్టరేట్ ప్రాంగణం లో ఫుడ్ వేస్టేజ్ కంపోస్టింగ్ యంత్రాన్ని రిబ్బన్ కత్తిరించి మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో నిర్మల్ ముధోల్ ఖానాపూర్ ల శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పలు పథకాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ రెడ్డి హాయంలో.. కడ్తా పేరిట సహకార సంఘాల దోపిడి కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**




పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిర్వీర్యం అయ్యాయని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజానిలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. 10 సంవత్సరాల కడ్తా పేరుతో రైతులను దోచుకొని దాచుకున్నారని ఇప్పుడు ఏమీ తెలియని సుద్దపూసల్ల ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ సొసైటీలు సహకార బ్యాంకుకు పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బకాయిలను ప్రశాంత్ రెడ్డి కట్టించాలని తెలిపారు. రైతులు ఎరువుల కోసం డబ్బులు కట్టినా, సహకార బ్యాంకుకు బకాయిలు కట్టందే ఎరువులు అందే పరిస్థితి లేదన్నారు. దీనికి ప్రశాంత్ రెడ్డే బాధ్యత వహించాలని అన్నారు. ప్రభుత్వం కావలసినంత ఎరువులను సరాపర చేసేందుకు సిద్ధంగా ఉందని, నిజామాబాద్ గోదాముల్లో దాదాపు 13000 టన్నుల యూరియా సరఫరాకు సిద్ధంగా ఉందని, నిజామాబాద్ జిల్లాలో 9 సొసైటీలపై విచారణ జరుగుతుంటే, కేవలం బాల్కొండ నియోజకవర్గంలో ఎనిమిది సొసైటీలు ఉండడము సిగ్గుచేటని, ప్రశాంత్ రెడ్డి హయంలో సొసైటీలలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని తెలిపారు. 2/3 మెజారిటీ సభ్యులు లేదా 20 శాతం మంది విచారణ జరపాలని కోరితేనే విచారణ జరుగుతుందని తెలిపారు. 10 సంవత్సరాల దోపిడీ వల్ల సహకార సంఘాల పై ప్రజలకు నమ్మకం పోయిందని, ఇప్పుడు రైతులే నడుంబిగించి తమతమ సొసైటీల పరిధిలో బకాయిలు ఉన్న డబ్బులను యాజమాన్యాలను ఒత్తిడి చేసి కట్టించాలని అన్నారు. రైతులు ప్రేక్షక పాత్ర వహిస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, దోచిన దాన్ని కక్కించాలని కోరారు. ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. ఇప్పటికే కేవలం 18 నెలల కాలంలో రైతుల సంక్షేమం కొరకు లక్ష కోట్ల ఖర్చుపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని రాబోవు కాలంలో ఐదు లక్షల కోట్లు రైతుల సంక్షేమ కొరకు ఖర్చు పెట్టాలని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. గత పది ఏళ్లలో రైతులకు బిందు సేద్యం కొరకు కనీసం డ్రిప్ఇరిగేషన్ కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులను బిందు సేద్యం వైపు మరలిస్తు సబ్సిడీ ద్వారా డ్రిప్ అందిస్తున్నామని తెలిపారు, కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన తండాల్లో కేంద్ర పథకాలపై అవగాహన సదస్సులు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం పిఎం ధర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ మరియు జన భగీధరి అభియాన్ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలములో మద్దిమళ్ళ, గర్జనపల్లి గ్రామాలు, రుద్రంగి మండలంలో మానాల గ్రామాన్ని ఎంపిక చేశారు. కలెక్టరు ఆద్వర్యములో ఈ పథకం క్రింద గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి కొరకు వివిధ విభాగాల అధికారుల ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి జూలై ఒకటి నుంచి 7 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లుగా శనివారము జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులలో ఆదార్ కార్డు, రేషన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పిఎం. కిసాన్, జన ధన అకౌంట్, జాబ్ కార్డ్, కులము సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ కవరేజ్ మొదలగునవి ఈ సదస్సులో దరఖాస్తులను స్వీకరించి అర్హులైన వారికి అందించడం జరుగుతుంది.



# నాణ్యత ప్రమాణాలను పాటించండి కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

రోడ్ వేయడం లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ పుష్పానగేష్ అన్నారు ఆర్సిపురం డివిజన్ అశోక్ నగర్ జ్యోతి నగర్ కాలనీల మధ్యలో ఈ మధ్య వేసిన ఓపెన్ డ్రైన్ పనులు పూర్తయ్ నందున రోడ్ మొత్తం గుంతలమయం కాగా సుమారు 50.00 లక్షలతో కొన్ని రోజుల క్రితం శంకుస్థాపన చేసిన జరుగుతున్న సీసీ రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులు ఈఈ సురేష్ డిఈ నరేంద్ర స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించి పరిశీలించి నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా రోడ్ వేయాలని రోడ్ల మీద నీరు నిలవకుండా స్లాబ్ లెవల్ చూసి రోడ్ వెయ్యాలని అధికారులను కాంట్రాక్టర్ ను కార్పొరేటర్ ఆదేశించారు అశోక్ నగర్ కాలనీ లో విడతల వారిగా సమస్యలన్ని పరిష్కరిస్తున్నందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు త్వరలోనే మస్జిద్ వద్ద నూతన డ్రైనేజీ పైప్ లైన్ పనులు కూడా ప్రారంభిస్తా మని కార్పొరేటర్ హామీ ఇచ్చారు కార్పొరేటర్ దంపతులతో కాలనీ అధ్యక్షులు శేషరెడ్డి మల్లయ్య కలీమ్ మాజీ ఎఎంసి డైరెక్టర్ ప్రమోద్ గౌడ్ చారి పవన్ నిషాద్ సంభాశివ రావు ధనసిరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు




# సిపిఐ మహాసభలో చేసిన తీర్మానాలనే పాటించాలి:లక్ష్మణ్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

సిపిఐ నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశానికి రెండోసారి జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన రామడుగు లక్ష్మణ్ ను ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో లక్ష్మణ్ ని పట్టణ సిపిఐ కార్యాలయంలో సన్మానించిన అనంతరం కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ మహాసభలో చేసిన తీర్మానాలను పార్టీ ప్రజా సంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కారము చేయాలని మందమర్రి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పాలన వ్యవస్థను మెరుగుపరచాలని అన్నారు. మందమర్రి రైల్వే స్టేషన్లో పాత పద్ధతిలో అన్ని ట్రైన్లను ఆపాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమనాథుని సుదర్శనం. జిల్లా కౌన్సిల్ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ. పట్టణ కార్యదర్శి కామర దుర్గా రాజు, బందారి రాజేశం, ఆంటోనీ దినేష్, రాయబారపు జనార్ధన్, జెట్టి మల్లయ్య, ఎండీ రసూల్, ఆర్ జనార్దన్, పీ బానయ్య, ఎలిగేటి వజ్ర, పిట్టల మంజుల తదితరులు పాల్గొన్నారు.




# టీజీ పిఇసెట్ లో 12వ ర్యాంక్ సాధించిన నీలగిరి సాయి మిత్రను సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా ఆదిలాబాద్,తలమడుగు మండల కేంద్రానికి చెందిన నీలగిరి మీనాక్షి,అశోక్ దంపతుల కుమార్తె సాయి మిత్ర తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో 12వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్ లో సాయి మిత్ర ను శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యకు సంబంధించి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం ఎమ్మెల్యే జీ ఎం ఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తయ్యాయని ఈ నెల 30వ తేది సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శనివారం ఉదయం జూనియర్ మరియు డిగ్రీ కళాశాల భవనాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలన్న లక్ష్యంతో గత సంవత్సరం గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో 4 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు ప్రతి తరగతి గదికి ఆధునాతన ఫర్నిచర్ అందించామని తెలిపారు వీటితో పాటు మండల పరిషత్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ కోటి రూపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డిజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి - ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూన్ 28.**



పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని బిజెపి సభా పక్ష నేత నియోజకవర్గ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన నిర్మల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. సమాజంలో పాత్రికేయుల వృత్తి ఎంతో గౌరవప్రదమైందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులచే ఆయన ప్రమాణస్వీకారం చేయించి కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.సంఘటితంగా ముందుకు వెళ్లాలి : మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాత్రికేయులంతా సంఘటితంగా ముందుకు వెళ్లాలని మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పాత్రికేయల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై కార్యవర్గ సభ్యులను అభినందించి సన్మానించారు. పాత్రికేయులంతా ఒక్కతాటికి చేరడం శుభ పరిణామ%శీ%అని అన్నారు.ప్రభుత్వ సహకారం అందిస్తాం: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు ప్రభుత్వపరంగా పాత్రికేయులకు అందే పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి అన్నారు.నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి ఘనంగా సన్మానించారు. లినూతన కార్యవర్గాన్ని సన్మానించిన పలువురు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నిర్మల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాసం శ్రీధర్ , ప్రధాన కార్యదర్శి బాస లక్ష్మీనారాయణ తో పాటు కార్యవర్గ సభ్యులందరినీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, పెన్షనర్ సంఘ జాతీయ నేత ఎంసీ లింగన్న, సభ్యులు, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్, సీనియర్ వైద్యులు డాక్టర్ చక్రధారి, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నేతలు,వివిధ కుల సంఘ సభ్యులు పలువురు ఘనంగా సన్మానించారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా సభకు రైతులను భారీగా తరలించాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

నిజామాబాదులో పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న అమిత్ షా సభకు రైతులను అధిక సంఖ్యలో తరలించాలని కిషాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బాల్కొండ మండల బిజెపి కార్యాలయంలో శనివారం ఆయన కార్యకర్తలతో పాటు రైతులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డు నిజామాబాద్ ఎంపీ అరవింద్ చొరవతో ప్రధాని నరేంద్ర మోడీ పసుపు బోర్డు ఏర్పాటు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈనెల 29న పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవానికి అమీత్ షా రావడం కార్యక్రమానికి భారీ ఎత్తున రైతులు వెళ్లి, పసుపు బోర్డు ఇచ్చిన మోడీకి కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి నవీన్, ఉపాధ్యక్షుడు కాల రవి, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కృష్ణ, నిరంబర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపన్న గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు నూతుల శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ కొత్తింటి రాకేష్, మండల కార్యవర్గ సభ్యులు తోట నవీన్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రవీందర్, నాయకులు చేర్యాల జగన్, ఉట్నూర్ రాం కిషన్, ఏద్దండి నర్సయ్య, చిన్నయ్య, కద్తల్ పెద్ద రాజేశ్వర్, వినోద్ ఎల్లాయి రాజేశ్వర్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# "వన మహోత్సవం" లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలి -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఎల్.ఆర్.ఎస్ పై సమీక్ష

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**



వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా సమగ్ర ప్రణాళికతో సమాయత్తం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నాటిన మొక్కలు సంరక్షించబడేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వన మహోత్సవం లక్ష్య సాధనకు ఆయా శాఖలు సమిష్టిగా కృషి చేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, ఎల్.ఆర్.ఎస్ అనుమతుల మంజూరు అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. గత సంవత్సరం వన మహోత్సవం లో భాగంగా నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. నాటిన వాటిలో ఎన్ని మొక్కలు బ్రతికాయి, ఎన్ని చనిపోయాయి అన్నది పరిశీలించి, చనిపోయిన వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొక్కలు నాటిన ప్రతి చోట వివరాలతో కూడిన నేమ్ బోర్డు ఉండాలన్నారు. ప్రస్తుత సీజన్ లో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారిస్తూ, ఎస్టిమేట్ లు జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల పంపిణీ కోసం నర్సరీలను సిద్ధం చేస్తూ, వాటిని నాటేందుకు నిర్దేశిత ప్రదేశాలలో గుంతలు తవ్వించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లలో మొక్కలు నాటే కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములు చేస్తూ, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నిర్ణీత గడువు లోపు నూటికి నూరు శాతం మొక్కలు నాటే లక్ష్యం పూర్తి కావాలని అన్నారు.

**ఫ్రై డే - డ్రై డే ప్రతి చోట అమలయ్యేలా చూడాలి**

కాగా, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని నివాస ప్రాంతాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలలో ఫ్రై డే - డ్రై డే కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దోమల నివారణ కోసం ప్రతి ఆవాసంలో తప్పనిసరిగా ఫాగింగ్ జరిపించాలన్నారు. మురికి నీటి గుంతలలో ఆయిల్ బాల్స్, మంచినీటి వనరులతో కూడిన వాటిలో గంబూషియా చేప పిల్లలను వదలాలని సూచించారు. డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తుగానే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పాజిటివ్ కేసులు నమోదైతే, పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారా లేదా అన్నది సూపర్వైజరీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. రాపిడ్ రెస్పాన్స్ బృందాలు తక్షణమే స్పందించేలా చూడాలన్నారు. కాగా, ప్లాట్ల (ఇంటి స్థలాల) క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ పత్రాలు అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు ఎల్.ఆర్.ఎస్ రాయితీ అమలులో ఉన్నందున, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులందరూ వెంటనే పనులు ప్రారంభించేలా తగిన తోడ్పాటు అందించాలని సూచించారు. వారం రోజులలో ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ అధికారి నివర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేల తన వంతు కృషి - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.శనివారం రోజు జైనాథ్,బేల,సాత్నాల,బోరజ్ మండలాల కు సంబంధించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జైనథ్ మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించగా,మండలాలకు చెందిన చెందిన 38 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాయల్ శంకర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా హాజరైన ఎమ్మెల్యే లబ్దిదారులకు చెక్కులను అందిస్తూ వివరాలను తెలుసుకున్నారు.ప్రభుత్వాలు ఎవైన పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు.ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు కరుణాకర్ రెడ్డి,రాకేష్ రెడ్డి,అశోక్ రెడ్డి,రమేష్ రెడ్డి,సన్నీ,రాకేష్,రాందాస్,రమేష్,విశాల్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సమావేశం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి. కార్యాలయంలో శనివారము జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం.సౌజన్య, అధ్యక్షులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం అధ్యక్షులు సోప్పరి రామచంద్రం అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి, రాజన్న సిరిసిల్ల సంఘ ఆదాయ వ్యయములు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పై చర్చ, మత్స్య కార్మికులకు కిసాన్ క్రెడిట్ కార్డులు మంజూరు మరియు రుణాలు, ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన, మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు, జిల్లా లోని మత్స్యకారులకు లబ్ధి చేకూర్చే అంశాలపై చర్చించి, ప్రణాళిక ప్రతిపాదనను ఆమోదించారు.ఉపాధ్యక్షులు అంబటి శేఖర్, జిల్లా డైరెక్టర్లు కూనవేణి పర్శరాములు, పని శివ రామ క్రిష్ణ, యామా తిరుపతి, నల్ల మోహన్, పిట్టల బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమనుజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

సమనుజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం తలమడుగు మండలం లోని కోడథ్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు ట్రస్ట్ చైర్మన్ కె.విశ్వనాధ్ అడ్వకేట్ తరపున పేద విద్యార్థులకు నోట్ బుక్కులు,పెన్నులు,పెన్సిల్లు పంపిణి చేశారు.కార్యక్రములో సమనుజ్ఞ ట్రస్ట్ చైర్మన్ కుర్మే విశ్వనాథ్ న్యాయవాది మాట్లాడుతూ ట్రస్ట్ తరపున ప్రతి సంవత్సరం స్కూలు ప్రారంభంలో పేద విద్యార్థులకు నోట్ బుక్కులు,పెన్నులు,పెన్సిల్లు పంపిణి చేయడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా లోని అట్టడుగు పేద ప్రజల పిల్లల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు సక్రమముగా లేని విద్యార్థులకు సమనుజ్ఞ ట్రస్ట్ తరపున భవిష్యత్తులో ఉన్నత చదువుల కోసం సముచితమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కంజుమర్ రైట్స్ అధ్యక్షులు ఎల్లుల సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రస్ట్ చైర్మన్ కే.విశ్వనాథ్ చేపట్టిన సేవా కార్యక్రమానికి అభినందనలు



తెలియజేశారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ వైస్ చైర్మెన్ సోని,ప్రధాన ఉపాధ్యయులు జీవన మాధురి,మాజీ ఆదిలాబాద్ మండల్ వైస్ ఎంపీపీ బయన్ వార్ గంగారెడ్డి,ఆదిలాబాద్ జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు మామిడి లక్ష్మణ్,కంజుమర్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షలు మునీశ్వర్ సుదర్శన్,తలమడుగు మండల్ కంజుమర్ రైట్స్ అధ్యక్షలు మంత్రి సంతోష్,కోడథ్ గ్రామ ట్రస్ట్ గౌరవ సభ్యులు చిలకూరి వెంకట్ రెడ్డీ,వెల్మమ సుధాకర్ రెడ్డీ,గొల్లమలయ్య,విద్యాకమిటి చైర్మన్ కాయపాక్ రమ,విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీ.తిమ్మయ్య కు డాక్టరేట్ ప్రదానం
## గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ యూఎస్ఏ ప్రదానం

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

సామాజిక, విద్య సేవలో అంకితభావంతో ముందుండి నడుస్తున్న బిటిఎమ్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి. తిమ్మయ్య కు గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, డెల్వేర్ స్టేట్, యూఎస్ఏ వారు గౌరవ డాక్టరేట్ (హానరరీ డాక్టరేట్) ప్రదానం చేశారు. శివారంభారతీయ విద్యా భవన్, మైలాపూర్, చెన్నై, తమిళనాడు లో జరిగిన హానరరీ అవార్డ్స్ సెరెమోనీ 2025 లో, పీపుల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా - భారత్ సేవక్ సామాజ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ గౌరవం, తిమ్మయ్య గారి వ్యక్తిగత విజయానికి కాకుండా, సమాజం పట్ల వారి నిబద్ధత, మానవతా విలువల పట్ల ఉన్న విధేయత కు లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది. బిటియం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమైన సేవా కార్యక్రమాలు: దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ ల పంపిణీ,రైతు ఆత్మహత్యల కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థి విద్యార్థినులకు స్పోర్ట్స్ డ్రెస్సులు స్కూల్ బ్యాగులు పంపిణీ,హరితహారం కార్యక్రమంలో భాగంగా వృక్షారోపణ (చెట్లు




నాటడం), రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మోటివేషనల్ కార్యక్రమాలు, ఎగ్జామ్ ప్యాడ్ ల పంపిణీ,మహిళా సాధికారత కోసం అవగాహన కార్యక్రమాలు,ప్రభుత్వ పాఠశాలలు %ci% కళాశాలలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రతిభా పురస్కారాల అందజేత, బీటీఎం సేవా ఫౌండేషన్ స్థాపన నుండి బీ. తిమ్మయ్య నాయకత్వంలో, అనేకమంది నిరాశ్రయులకు, వెనుకబడిన వర్గాలకు, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుతూ, సేవను ధర్మంగా భావిస్తూ నిత్యం ప్రజలతో కలిసి ముందుకు సాగుతోంది.

# జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, డాక్టర్ వాకిటి శ్రీహరి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల పరిధి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పాడి పరిశ్రమల క్రీడల శాఖ శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు వద్ద అదనంగా మరో బ్రిడ్జి నిర్మాణానికి 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నామని అన్నారు. జూరాల ప్రాజెక్టు ప్రమాదంలో అని ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ అసత్య ప్రచారలకు తెర లేపారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టులను గాలికి వదిలేసారని అన్నారు. రైతు సంక్షేమ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులో నీల్ల నిలువ చేసి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందిస్తున్నామని అన్నారు. జూరాల ప్రాజెక్టుపై రోజు పెద్ద,పెద్ద వాహనాలు రాకపోకలు జరుగుతున్న కారణంగా బ్రిడ్జికి ప్రమాదం వాటిల్లే ముప్పు ఉందని అలా జరగకుండా ఉండేందుకు వీలుగా అదనంగా ఒక బ్రిడ్జి నిర్మాణం పనులను చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చర్యలు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజా సంక్షేమ లక్ష్యంగా అధికారులను పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాగునీటి తాగునీటి కోసం పెద్దపీట వేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టాలని అన్నారు. వీరి వెంట రాష్ట్ర ప్రాథమిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, నారం పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, గద్వాల



ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపురం మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, గద్వాల జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్. ఎం. అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు కొత్త గౌని మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసిలు పి. తిరుమలేష్,ఎం. విష్ణు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోసిరి గారి విష్ణు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు హనుమంతు నాయక్, టి. రవికాంత్, ఆంజనేయులు గౌడ్, కమలాకర్ గౌడ్, వీరేష్ గౌడ్, నరేష్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# యువకుడి బలవన్మరణం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం 22 ఏళ్ల యువకుడు బద్దిపడగ అజయ్, ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లుగా ఘటన వెలుగు చూసింది. మృతునికి తల్లి ఉంది. దీనికి కారణం తెలియాల్సి ఉంది.



# సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహనా

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

పోచంపాడు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో శనివారము డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కలిగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, డి హెచ్ ఈ స్వామి సులోచన, ఉపకేంద్రం అధికారి మురళి, పర్యవేక్షకులు వనమాల పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ తరలిన తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతి నిధి అమరచింత వనపర్తి జిల్లా.**

నాగర్ కర్నూల్ ఉమ్మడి పాలమూరు జిల్లా తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుల సమావేశానికి శనివారం అమరచింత నుండి తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు బయలుదేరి వెళ్లారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎర్రన్న సీనియర్ కళాకారులు శ్యాంసుందర్ ఏ రవీందర్ కమిటీలో ఉన్న ముఖ్య కళాకారులు అందరూ బయలుదేరి వెళు _న్నామని తెలిపారు.నాగర్ కర్నూల్ పట్టణంలో లక్ష్మణ చారి భవనంలో సమావేశం జరుగుతుందని వనపర్తి జిల్లా ప్రజానాట్య మండలి నాయకులు భారీగా తరలి వెళ్లారు.




# ప్రధాన ఉపాధ్యాయురాలు గంధం కళావతమ్మ పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న గంధం కళావతమ్మ పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి చేతుల మీద పదవి విరమణ చేయనున్న గంధం కళావతమ్మకు ఘనంగా సన్మానం చేసి వారి యొక్క సేవలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యపరంగా ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందిస్తానని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, రిటైర్డ్ ఎంఈఓ ఎస్సీ రత్నం. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, కృష్ణవేణి, బాలస్వామి, పద్మమ్మ, ఉపాధ్యాయులు రాములు, రమేష్, బీ.టీ. కిరణ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా, నాగరాజు, ల్యాబ్ శామ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనతోనే దేశం సుభిక్షం

## -బిజెపికి తొత్తులుగా కూటమి పార్టీలు-తోడైన వైకాపా : వైఎస్ షర్మిల విమర్శలు





**కాకినాడ,జూన్28సమయజ్యోతి:**

దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బీజేపీకి తొత్తులుగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ ఏనాడు బీజేపీకి అనువుగా వ్యవహరించలేదని జగన్ అలా వ్యవహరించి వైయస్ పరువు తీసారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లుగా హోదా ఇచ్చినట్టుగా, హామీలు అమలు చేసిననట్లుగా, పోలవరం ప్రాజెక్టు నిర్మించినట్లుగా, అమరావతి పూర్తి చేసినట్లుగా బాబు, పవన్ ఊహించుకుంటున్నారేమోనని ఎద్దేవా అన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేట్ పరం చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో 18వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఉచిత బస్సు హామీకి తక్కువ బ్జడెట్ అవుతుందని అయినా దాన్ని అమలు చేయలేదని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో చాలా బాగా అమలవుతుందని షర్మిల చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కడితేనే అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని నిపుణులు చెబుతున్నా కేంద్ర మాత్రం 41 మీటర్లు కడితేనే నిధులు ఇస్తామని చెప్పిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై 32 వేల కోట్లు వేస్తే గడిచిన ఒక ఏడాదిలో కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయల భారాలను మోపిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇంతటి అన్యాయం చేస్తున్న పాలక కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ ఇంకా వారికి విధానాలకు మద్దతిచ్చి తొత్తులుగా వ్యవహరించడం తగదని షర్మిల ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తల సమస్యలు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దత్తత గొప్ప కార్యక్రమం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కితాబు

**జగిత్యాల,జూన్28సమయజ్యోతి:**

పేద విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొల్లపల్లి గణేష్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థుల సంక్షేమానికి విద్యార్థి దత్తత కార్యక్రమాన్ని చేపట్టారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ధర్మపురి పట్టణంలో శనివారం విద్యార్థి దత్తత కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాములు, స్థానిక ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, గాదె శ్రీనివాస్, పెండ్యాల మహేందర్, ఎంఈఓ సీతాలక్ష్మి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక దాడులు సరికావు: కెటిఆర్

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:**

ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని మాజీమంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అదే క్రమంలో.. అబద్దాలకు, అసందర్భ ప్రేలాపనలకు, మీడియా ముసుగులో చేసే రాజకీయాలకు కూడా అస్సలు తావు ఉండకూడదని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లోని ఓ న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి ఘటన నేపథ్యంలో కేటీఆర్ స్పందించి ఈ మేరకు ప్రకటన చేశారు.' కానీ, నేటి రాజకీయాల్లో అన్నీ మెయిన్ స్ట్రీమ్‌కి తీసుకొచ్చారు. భారాస సోదరులు సంయమనం పాటించాలి. న్యాయ పక్రియను నమ్ముకుందాం. మీ బాధను అర్థం చేసుకోగలను. పార్టీ, నాపై మీకు ఉన్న ప్రేమను గౌరవిస్తాను. ఈ బురదజల్లే ప్రయత్నంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం' అని కేటీఆర్ తెలిపారు.

# అన్నపూర్ణా క్యాంటీన్ పేర్లు మార్పు తగదు: కెటిఆర్

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:**

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు. 2028లో భారాస తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అర్థరహిత నిర్ణయాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నారు. ఇందిర క్యాంటిన్లుగా పేరు మార్చి.. రూ.5కే భోజనం, అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

**న్యూఢిల్లీ,జూన్28సమయజ్యోతి:**

'రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్' చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండటంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి రా చీఫ్‌గా పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవిలో ఆయన రెండేళ్లపాటు కొనసాగనున్నారు. కాగా, పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్నారు. పాకిస్థాన్‌పై ఇటీవలే భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు.

# మహాటీవీ ఛానల్‌పై దుండగుల దాడి చంద్రబాబు, లోకేశ్ ఖండన

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:**

తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహా న్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్ లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. పీ సీఎం చంద్రబాబు ఈ ఘటనపై సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో స్పందించారు. ' హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని చంద్రబాబు అన్నారు. మంత్రి నారా లోకేష్ కూడా మహాన్యూస్ పై దాడిని ఖండించారు. 'తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను. హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నానని లోకేష్ అన్నారు.

# నంద్యాల పట్టణం అభివద్ధికి సమిష్టిగా కృషి: మంత్రి ఫరూక్

**నంద్యాల,జూన్28సమయజ్యోతి:**

నంద్యాల పట్టణం అభివద్ధికి అధికారులందరు సమిష్టిగా కలిసి పని చేయాలని రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల మున్సిపాలిటీని మంత్రి ఫరూక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ ఎంఈ గుర్రప్పలను సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా ఛార్జ్ తీసుకున్న శేషన్నతో.. మున్సిపల్ సిబ్బంది సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి నంద్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్, ఇంజనీరింగ్ డిఈఈలు శానిటేషన్ సూపర్ వైజర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు ఎన్ఐఎకు బబదిలీ చేస్తూ ఆదేశాలు

**అమరావతి,జూన్28సమయజ్యోతి:**

విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ అయింది. సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల ఉగ్రకుట్ర కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. ఇద్దరు నిందితులు హైదరాబాద్, విజయనగరంతో పాటు దేశంలోని పలు చోట్ల బాంబు పేలుళ్లకు కుట్ర ప్లాన్ చేశారు. సిరాజ్, సమీర్‌లు ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్నారు. త్వరలోనే నిందితులు ఇద్దరినీ ఎన్ఐఏ అదుపులోకి తీసుకోనుంది. ఇద్దరినీ ఎన్ఐఏకు అప్పగించేందుకు విజయనగరం పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. విజయనగరంకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ హైదరాబాద్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద భావజాలం ఉన్న వారితో ఏర్పాటు చేసుకున్న సంబంధాలు, ఇతర కార్యకలాపాలపై ఎన్ఐఏ కొన్ని నెలలుగా కన్నేసి ఉంచింది. సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్‌తో కలిసి సిరాజ్ భారీ పేలుళ్ల కుట్రకు పథకం రూపొందించి.. అమలు చేసే దశలో దొరికిపోయాడు. మే 16న సిరాజ్, సమీర్‌లను విజయనగరం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఎన్ఐఏ, యాంటీ బాంబ్ స్క్వాడ్, మిగిలిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విజయనగరంలో ఇద్దరినీ వారం రోజుల పాటు విచారించారు. గడువు ముగిసిన వెంటనే సిరాజ్, సమీర్‌లను కోర్టులో హాజరుపర్చగా.. మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి నుంచి సేకరించిన ఆధారాలపై ఇంకా లోతైన దర్యాప్తు అవసరమని ఎన్ఐఏ భావించింది. కేసును ఎన్ఐఏకు అప్పజెప్పాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలను జారీ చేసింది. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలోని ఎన్ఐఏ అధికారులు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ సహాయంతో పేలుళ్లకు సిరాజ్ ఎ÷-లాన్ చేశాడు. ఇమ్రాన్ పంపిన డబ్బులతో సిరాజ్ పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడు.

# గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట

## కాంట్రాక్ట్ వాటర్ వర్కర్స్ సమ్మె విరమణ

**విశాఖపట్టణం,జూన్28సమయజ్యోతి:**

గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట లభించింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కాంట్రాక్ట్ వాటర్ వర్కర్స్ సమ్మెను తాత్కాలికంగా విరమించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన చర్చలలో జీవీఎంసీ గడువు కావాలని కోరింది. వర్కర్స్ డిమాండ్లను బుధవారం లోపు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. జీవీఎంసీ మాట తప్పితే.. శుక్రవారం నుంచి తిరిగి నిరవధిక సమ్మెకు వెళతాం అని యూనియన్లు హెచ్చరించాయి. తాత్కాలిక సమ్మె విరమణతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తిరిగి విధులకు హాజరుకానున్నారు. సిబ్బంది మొత్తం తమ తమ డ్యూటీలలో చేరేందుకు సిద్ధమయ్యారు. పంపింగ్, డిస్ట్రిబ్యూషన్‌కు సమయం పట్టే అవకాశం ఉంది. మంచినీటి సరఫరా పునరుద్ధరణకు నాలుగు నుంచి ఆరు గంటల సమయం పట్టనుంది. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో శుక్రవారం జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. రెండోరోజు చర్చలు సఫలం అయ్యాయి. విషయం తెలిసిన విశాఖ ప్రజలు ఆనందపడిపోతున్నారు. ఈరోజు సాయంత్రానికి నీరు అందనుంది.పంపింగ్ నుంచి డిస్ట్రిబ్యూషన్ వరకు కార్మికులు విధులు బహిష్కరించి.. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నిరవధిక సమ్మె కారణంగా విశాఖలోని మూడు లక్షల ఇంటి కులాయిలు సహా పలు కీలక పరిశ్రమలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దాదాపు 30 గంటలుగా పంపింగ్ పక్రియ స్థంభించిపోవడంతో పలు కాలనీల ప్రజలు మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకున్న జీవీఎంసీ.. కార్మికుల డిమాండ్లకు ఒప్పుకుంది. త్వరలోనే డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది.

# అల్లూరి కవిజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్

**విశాఖపట్టణం,జూన్28సమయజ్యోతి:**

అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ కిచెన్ ను విజ్ఞాన కేంద్రం చైర్మన్ సిహెచ్.నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ కిచెన్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే విద్యా, వైజ్ఞానిక, సామాజిక, సాంస్కృతిక, మేధో, పరిశోధనా కార్యక్రమాలకు ఎంతో తోడ్పాటు నిస్తుందని అన్నారు. అలాగే ఈ కేంద్రం నిరంతరం బాలోత్వంవాలు, బాలల్లో శాస్త్రీయ దృక్పథం కలిగించే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్, టైలరింగ్ , ట్యూషన్ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణ, మెడికల్ క్యాంపులు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అనతి కాలంలోనే విశాఖ నగరంలో ఎంతో పేరు గడిచిందని కొనియాడారు. తాజాగా విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కిచెన్ కి కుక్కర్లు, వంట స్టవ్వులు, పాత్రలు ఇచ్చిన రామారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం సెక్రటరీ డా, బి గంగారావు, ట్రస్టీ ఎం జగ్గునాయుడు, ట్రస్ట్ నిర్వాకులు ఎం ఆర్ డి రాజు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వాహకులు జిఎస్ రాజేశ్వరరావు, దండు నాగేశ్వరావు, బుజ్జి, కామేశ్వరరావు, కొండప్ప తదితర లు పాల్గొన్నారు.

# చంద్రబాబు రీకాల్ కార్యక్రమం హాస్యాస్పదం

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్

**కోనసీమ,జూన్28సమయజ్యోతి:**

రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం నిర్వహించడం అత్యంత హాస్యాస్పదమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, వికలాంగుల పింఛన్ల పెంపు, ప్రత్యేక హోదా, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం వంటి హామీలు అమలు చేయలేదన్నారు. జగన్ (ఈనీసపుస అఓ జా ఏజీణజీని) ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. కమిషన్‌ల కోసం అమర్‌రాజా, కియా వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రం చేశారన్నారు. నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీలు అంటూ వారికి ఒక రుణం కూడా మంజూరు చేయలేదని విమర్శలు గుప్పించారు. ఎస్సీలకు సంబంధించి 26 పథకాలను రద్దు చేసింది జగన్ ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు గానీ ఒక్క పైసా కూడా కార్పొరేషన్‌లకు వేయలేదన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించలేదని.. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను అంత దారుణంగా చీదరించుకున్నా బుద్ధిలేకుండా రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం చేపట్టడం దారుణమంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ వాళ్ళ పరిస్థితి నూతిలో కప్పల మాదిరిగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.

# జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నారు ఎమ్మెల్యే గంటా శీనివాసరావు ఎద్దేవా

**విశాఖపట్టణం,జూన్28సమయజ్యోతి:**

జగన్ 175 నియోజకవర్గాల ఇంఛార్జ్‌ల సమావేశంలో అన్నీ అవాస్తవాలే అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. వైసీపీ రీకాల్ బాబు అనే కార్యక్రమానికి తెరలేపారని.. జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నారంటూ ఎద్దేవా చేశారు. క్విట్ పాలిటిక్స్ జగన్... అనే నినాదాన్ని తాము ఇస్తున్నామన్నారు. అన్యాయానికి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అంటూ దుయ్యబట్టారు. జగన్ రాజకీయాలలో ఉండటానికి అనర్హుడన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలలో 80 శాతం అమలు చేశారని తెలిపారు. జగన్‌కు, వైసీపీ నాయకులకు దమ్ముంటే కూటమి హామీల అమలు , గతంలో వైసీపీ ఇచ్చిన హామీల అమలుపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారన్నారని విమర్శించారు.

# పివికి కెసిఆర్ ఘన నివాళి

## ఘనంగా నివాళి అర్పించిన పార్టీ నేతలు

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:** పీవీ మన తెలంగాణ ఠీవి.. భారతదేశ ఆణిముత్యం..' అని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. పీవీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే నివాళి అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన దేశాభ్యున్నతికి చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డగా, పాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి పీవీ అని ప్రశంసించారు. బహు భాషా కోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడుగా, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన తీరు అజరామరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా కొద్దికాలమే పనిచేసినా ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలు ఆదర్శమని కొనియాడారు. వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 'పీవీని తెలంగాణ ఠీవిగా' ప్రపంచానికి చాటిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. పీవీ శతజయంత్యుత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కా కుండా, భవిష్యత్తు తరాలు ఆయన కృషిని గుర్తుంచుకొని స్ఫూర్తి పొందేవిధంగా నెక్లెస్ రోడ్డుకు పీవీ మార్గ్‌గా నామకరణం చేశామని గుర్తుచేశారు. పీవీ 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పామని, పీవీ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిం చాలని నిర్ణయించామని పేర్కొ న్నారు. ఆయన వారసత్వం కొనసాగింపుగా కూతురు సురభి వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. పీవీకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. పీవీ కృషికి గుర్తింపుగా వంగర, లక్నెపల్లిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడంతో పాటు వరంగల్, కరీంనగర్, వంగర, ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పీవీ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకు న్నామని వివరించారు. పీవీ గొప్పదనాన్ని స్మరించుకోవడం అంటే తెలంగాణ బిడ్డలు తమ గొప్పదనాన్ని గుర్తుచేసు కోవడమేనని కేసీఆర్ పేర్కొన్నారు.

# గిగ్ వర్కర్ల కోసం బోర్డు ఏర్పాటు యోచన

## ఉత్తమ పాలసీ ద్వారా వారికి రక్షణ

## కార్మికశాఖ మంత్రి వివేక్ వెల్లడి

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:** రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు ఉత్తమ పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీ దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని ఆయన అన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. శుక్రవా రం గి గ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష స మావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ఆయన మీ డియాతో మాట్లాడుతూ గిగ్ కార్మికులు చాలా స మస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకొస్తామని ఆయన చెప్పారు. యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని మంత్రి వివేక్ గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త యాక్ట్‌లో భాగంగా 2 శాతం సెస్ వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలన్న ప్రతిపాదనను బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?

## జిహెచ్ఎంసి ముందు బిఆర్ఎస్ నేతల ధర్నా

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కార్పోరేటర్లు

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:** అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసిందన్నారు. పేరు మార్చాలని ఉద్దేశం ఉంటే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందన్నారు. 'ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు' అని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే తాము కొనసాగించడం జరిగిందన్నారు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తుకు వస్తారని.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారని.. మరి అది కట్టింది ఎవరని ప్రశ్నించారు. తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని విమర్శించారు. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.



# వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

## 607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్

## ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు ఇచ్చినట్టు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉండాలి. సంబంధిత విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమ వుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ - లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

# ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన

## ప్రజలకు సేవ చేయడమే కటూమి లక్ష్యం

## కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం,జూన్28సమయజ్యోతి:** ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి మా కూటమి ప్రభుత్వానికి లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన.. పాతపట్నంలో 265 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.. పాతపట్నం నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగా ఇసుక మాఫియా, భూధందాలు, లిక్కర్ మీద సొమ్ము చేసుకోవడం లేదన్నారు.. ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి కూడా మా కూటమి ప్రభుత్వానిది కాదన్నారు.. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వాతంత్రం వచ్చేటట్లుగా స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని పేర్కొన్నారు.. ప్రజలు ఎవరైనా సమస్యలు పరిష్కరించుకుంటే మమ్మల్ని అక్కడికక్కడే నిలదీస్తే మేం వారిపై ఎటువంటి అధికార జులుం ప్రదర్శించకుండా.. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు. మరోవైపు, శ్రీకాకుళం జిల్లాలో ఇండియా టర్న్స్ పింక్ సంస్థ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అ‌ఊఖీ ద్వారా మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం జిల్లాలోని 10,000 మంది గ్రామీణ మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం మహిళలో అవగాహన పెంపొందించి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, తద్వారా జీవితాలను రక్షించడం అన్నారు.. ఈ కార్యక్రమంలో నాతో పాటు ంంఎ చైర్మన్ విపిన్ కుమార్, ఊఖీ సభ్యులు శ్రీనివాస్, ఇండియా టర్న్స్ పింక్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్ ,బగ్గు రమణ మూర్తి పాల్గొన్నారు. గ్రామీణ సమాజాలలోని మహిళలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు ముందస్తు రోగ నిర్ధారణ సేవలను అందించేందుకు మేం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.



# బక్కన్నపాలెంలో నీటి సరఫరా నిలిపివేతపై ఆందోళన

**విశాఖపట్టణం,జూన్28సమయజ్యోతి:** బక్కన్న పాలెం జివిఎంసి పరిధిలో తాగునీరును నిలిపివేశారు. జివిఎమ్ సి చరిత్రలో మంచినీటి సరఫరా ఆగిపోవడం ఇదే తొలిసారి అని పలు కాలనీల ప్రజలు అన్నారు. 3 లక్షల ఇంటి కుళాయిలకు మంచినీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బక్కన్న పాలెంలో ఖాళీ బిందెలతో మహిళలు ధర్నాచేశారు. తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని మహిళలు చెప్పారు. మరోసారి మేయర్ తో చర్చలకు వాటర్ సప్లై ఉద్యోగులు వెళ్లనున్నారని తెలిపారు. చర్చలు సఫలం అయితేనే.. వాటర్ సప్లై ఉద్యోగులు నీటిని విడుదల చేస్తామంటున్నారని మహిళలు స్పష్టం చేశారు.

# బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

## ఆవిష్కరించి అభినందించిన వెంకయ్యనాయుడు

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:** పోలీసు అధికారిగా ఉండి మంచి పుస్తకం రాయడం గొప్ప విషయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కిల్లాడ సత్యనారాయణ రచించిన పుస్తకం 'బహుముఖ బనారస్' ను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్య ఆలయ జ్ఞాపికను సత్యనారాయణ ఆయనకు అందించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను సృశించిందని అన్నారు. మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది అని చెప్పారు. యువతలో మార్పు రావాలని, సామాజిక, సాంస్కృతిక పునర్ వైభవం సాధించాలని సూచించారు. హిందూ అనేది జీవన విధానం అని సంపద, జనాభా, విజ్ఞానం ఉన్న దేశం మనది అని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాలు వికసిత భారత్ కు తోడ్పడతాయని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు.

# ఓటర్ల జాబితా రూపొందించడంలో సహకరించండి..

## అర్హులైన యువ ఓటర్ల నమోదు దిశగా ప్రోత్సహించండి..

## డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం

**విజయవాడ,జూన్28సమయజ్యోతి:** దోషరహిత, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అర్హులైన యువ ఓటర్లను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.కలెక్టరేట్‌లోని ఎవిఎస్ఎన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్‌వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు బూత్ లెవెల్ అధికారులతో బూత్ లెవెల్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకొని అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్‌వో నివృత్తి చేశారు. మరణించిన ఓటర్ల తొలగింపు పై అన్ని స్థాయిలలోను విచారణ చేయాలని, ఒకే కుంటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా, ఒకే డోర్ నెంబర్‌తో నమోదై ఉన్న నగరపాలక సంస్థ పరిధిలో అపార్టమెంట్ విషయంలోను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాజకీయ పక్షాల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.సమావేశంలో ఎన్నికల సెల్ డిప్యూటీ తహాశీల్ధార్ ఎఎస్ఆర్ గోపాలరెడ్డి, వై రామయ్య (టిడిపి), తరుణ్ కాకాని (బీజేపీ), బి. పుష్పరాజ్ (బిఎస్‌పి) బొర్రా కిరణ్ (ఐఎన్‌సి), ఎస్.అనిల్‌చంద్ (ఐఎన్‌సి) పాల్గొన్నారు.

# కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

## క్రమశిక్షణా కమిటీ ముందు కొండా మురళి వివరణ

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:** కాంగ్రెస్ నేతలంటే గౌరవం ఉంది. కొందరు నేతలు నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నారు. వాటిని పట్టించుకోవద్దని కాంగ్రెస్ నేత కొండా మురళి ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. కాంగ్రెస్ నేత కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన.. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి ముందు వివరణ ఇచ్చారు. ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. 'నా వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం ఉంది. కొందరు నేతలపై వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో అందరికీ తెలుసు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే కోరాను. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. బీసీలకు మేలు జరగాలని 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే తపన మా అందరిలో ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి మాట్లాడారు. మేం నోటీసు ఇస్తే కొండా మురళి వచ్చారు. ఆయన మాకు వివరణ ఇచ్చారు. రాతపూర్వకంగా కూడా వివరణ ఇచ్చారని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

## నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్

## జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:** తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

# జలయజ్ఞంతో మొదలైన ధనయజ్ఞం

## -ప్రాజెక్టులు చేపట్టి..బడ్డులు కొట్టేసే యత్నం-పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం




**అమరావతి,జూన్28సమయజ్యోతి:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను ఏకకాలంలో చేపట్టి అవి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు ధనయజ్ఞం లాగా మారిన వైనం చూసాం. అలాగే 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరంతో కలిపి 56 సాగునీటి ప్రాజెక్టులను రూ.80,792 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పి వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి 4 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని ప్రకటించి రూ.61,573.15 కేటాయించి, అందులో రూ.32,059,61 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా ప్రజలు ప్రశ్నించాలి. కేంద్రం ఆరా తీయాలి. ఎందుకంటే ఇది సాధ్యమా కాదా అన్నది ముందు తేల్చాలి. కెసిఆర్ లాగా చంద్రబాబు చేస్తానంటూ చూస్తూ ఊరుకోరాదు. బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు చెబుతున్నారు. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 41 మీటర్ల వరకే నీరు వుంటే 42 మీటర్ల నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీరు తరలిస్తామనడం ఎలా సాధ్యం? అలాగే రెండో దశలో కొత్తగా పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి దగ్గర 150 టిఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ నిర్మించాలి. దీనివల్ల బొల్లాపల్లి మండలంలో 15 గ్రామాలు నీటి మునుగుతాయి. వీరికి పునరావాసం కల్పించాలి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే ఇప్పటికీ పరిహారం, మౌలిక సౌకర్యాలు కల్పించక పోవడంతో వారు పోరాడుతున్నారు. కొత్తగా ఈ 15 గ్రామాల పునరావాసం ఎప్పటికి తీరుతుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది. మూడో దశలో బొల్లాపల్లి రిజర్వాయర్‌లో 172 మీటర్ల నుండి 300 మీటర్లకు ఎత్తిపోసి, నల్లమలలో తవ్వే టన్నెళ్ల ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించాలి. బనకచర్ల మొత్తం ప్రాజెక్టు ఖర్చులో ఈ మూడో దశ పనులకే దాదాపు సగం ఖర్చు అవుతుంది. మొదటి, రెండు దశలతో పోలిస్తే మూడో దశ పని క్లిష్టమైంది. బనకచర్ల ప్రాజెక్టును సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అంటున్నారు. అంటే నీటిపారుదల శాఖ సిబ్బంది వేతనాలు, ప్రాజెక్టు నిర్వహణకు అయ్యే ఖర్చును రైతులే భరించాలేమో! ప్రస్తుత ఖర్చుల ప్రకారం ఎకరాకు యాభై వేల రూపాయలను రైతులు చెల్లించాలి. ఇది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెరగడమే తప్ప తగ్గే సమస్యే లేదు. దాదాపు ఉచితంగా సాగునీరు ఇస్తేనే పండిన పంట గిట్టుబాటు కాక ప్రాజెక్టులో నీరు వున్నప్పటికీ ధాన్యం పడించడానికి రైతులు సిద్ధపడని స్థితిలో ఇంత ఖర్చును భరించడం వ్యవసాయదారులకు సాధ్యమా? ఈ మాత్రం ఆలోచన పాలకులకు తెలియక కాదు. డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని గతంలో జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ద్వారా అమలు చేయించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అటు విద్యుత్ చార్జీలు, ఇటు సాగునీటి ఖర్చులను పేద రైతులే కాదు, మధ్యతరగతి రైతులు కూడా భరించడం సాధ్యం కాదు. ఇప్పటికే రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో 11 లక్షల ఎకరాల భూమి కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోతుంది. రానున్న రోజుల్లో బనకచర్ల లాంటి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుల ద్వారా మరికొన్ని లక్షల ఎకరాల భూమి ఈ కంపెనీల చేతుల్లోకి వెళ్తుంది. అందువల్ల ముందుగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి. జలయజ్ఞం పేరుతో చేపట్టిన ధనయజ్ఞానికి చెల్లుచీటి పలకాలి.

# ఇది ముమ్మాటికీ టిఎంసి ప్రభుత్వ వైఫల్యం

## తన కూతరు ఘటన తరవాత పరిస్థితులు మారలేదు

## తాజా ఘటనపై ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్ర ఆవేదన

**కోల్‌కతా,జూన్28సమయజ్యోతి:**

గతంలో కోలకతాలోని ఆర్జీకర్ వైద్య కళాశాలలో ఓ విద్యార్థినిపై హత్యాచార ఘటన మరవకముందే పశ్చిమబెంగాల్‌లో న్యాయ కళాశాల ప్రాంగణంలోనే ఓ విద్యార్థిని (24)పై సామూహిక అత్యాచార ఘటన నెలకొనడంతో మహిళల భద్రతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. ఈ దారుణాన్ని 'ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్రంగా ఖండించారు. ఈ కేసులో అరెస్టయిన వారంతా అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారే అని ఆరోపించారు. టీఎంసీ ప్రభుత్వ ఉదాసీనత వల్లే రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో తన కుమార్తె హత్యాచారానికి గురైనప్పుడు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేసినా.. ఎంత పోరాడినా మహిళలపై జరుగుతున్న దారుణాలలో ఎలాంటి మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 'నా కుమార్తె లాంటి అభాగ్యులు ఇంకా ఎంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలి కావాలి. రాష్ట్రంలో ఇటువంటి దారుణాలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. నా కుమార్తె విషయంలో జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ.. వేల మంది వీధుల్లోకి వచ్చారు. అయినా ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కాలేజీలోని వారే దారుణాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావద్దంటే న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు కఠిన శిక్ష విధించాలి' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యాయ విద్యార్థినిపై అత్యాచార ఘటనపై టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థినిపై ఆమె స్నేహితులు అత్యాచారం చేస్తే ఎవరేం చేస్తారని ప్రశ్నించారు. పోలీసులు కళాశాలల్లో ఉంటారా అంటూ మీడియాపై విరుచుకుపడ్డారు. ఇటువంటి ఘటనల్లో మహిళలు ప్రభుత్వాలతో కాకుండా ఈ దారుణాలకు పాల్పడుతున్న మగాళ్లకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఆయన వ్యాఖ్యలను ప్రతిపక్ష భాజపా నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కోల్‌కతాలోని ఓ న్యాయ కళాశాల విద్యార్థిని(24)పై పూర్వ విద్యార్థి, ఇద్దరు సీనియర్లు విద్యాసంస్థ ప్రాంగణంలోనే అత్యాచారానికి ఒడిగట్టారు. విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినట్టు వైద్య పరీక్షల్లో రూఢీ అయిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గురువారం ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా.. శుక్రవారం ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా(31)కు అదుపులోకి తీసుకున్నారు. మోనోజిత్ మిశ్రాకు టీఎంసీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నట్లు తెలుస్తోంది. తనను వదిలేయాలంటూ ఆమె ఎంతగా ప్రాధేయపడినా నిందితులు కనికరించలేదని.. తనపై చేసిన దారుణాన్ని రికార్డ్ చేసి ఆ వీడియోలను అందరికీ చూపిస్తామని బెదిరించారని బాధితురాలు వాపోయింది. తప్పించుకొనేందుకు ప్రయత్నిస్తే హాకీ స్టిక్‌తో దాడి చేశారని పోలీసులకు వెల్లడించింది.

# స్వేచ్ఛ బలవన్మరణంపై పోలీసుల దర్యాప్తు

## పూర్ణచందర్ రావు కారణమని తండ్రి ఫిర్యాదు

**హైదరాబాద్,జూన్28సమయజ్యోతి:**



తన కూతురు స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్యకు పూర్ణచందర్ రావు అనే వ్యక్తి కారణమని ఆమె తండ్రి తెలిపారు. భర్తతో విడిపోయాక పూర్ణచందర్ రావుతో స్వేచ్ఛ ఉంటున్నారన్నారు. స్వేచ్ఛ, పూర్ణచంద్రరావు మధ్య కొన్నాళ్లుగా విబేధాలు ఉన్నాయని, స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని పూర్ణచంద్రరావు మాట ఇచ్చి ఆమెతో సహజీవనం చేశాడని పేర్కొన్నారు. పెళ్లి చేసుకోవాలని స్వేచ్ఛ ఒత్తిడి చేయడంతో కాలయాపన చేస్తూ అతడు వచ్చాడని, ఈ విషయంలోనే తన కూతురు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. తన కూతురు ఆత్మహత్యకు కారణమైన పూర్ణచంద్ర రావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్ణచంద్రర్ రావు ఓ న్యూస్ చానల్ పని చేసేవాడని తండ్రి తెలిపారు. గతంలో పూర్ణచందర్ రావుతో విభేదాలు రావడంతో విడిపోతామని పలుమార్లు తన కూతురు చెప్పిందని వాపోయాడు. చిక్కడ పల్లిలో జవహర్ నగర్ లో ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జవహర్ నగర్ లో తాను నివసిస్తున్న ఇంటిలోనే శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్వేచ్ఛ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు శంకర్, శ్రీదేవిలతో కలిసి కొన్నిరోజుల క్రితం వరకు రాంనగర్ లోని ఒక ఇంట్లో ఉన్న స్వేచ్ఛ ఇటీవలే జవహర్ నగర్ లోని ఇంటికి మారింది. చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ఘటనా స్థలాన్ని సందర్శించి స్వేచ్ఛ ఆత్మహత్యకు దారితీసిన కారణాలను అన్వేషిస్తున్నారు. ఐదేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకున్న ఆమె.. కూతురు, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని సమాచారం. అతనితో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయగా.. తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో పనిచేస్తున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై దుమారం

## తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఓ మహిళ ఫిర్యాదు

**కోల్‌కతా,జూన్28సమయజ్యోతి:**



పద్మ శ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. కార్తీక్ మహారాజ్ గా ప్రసిద్ధి చెందిన స్వామి ప్రదీప్తానంద తనపై పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. తనకు పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2013 నుంచి పలుమార్లు తనపై కార్తీక్ మహారాజ్ అత్యాచారం చేశాడని వెల్లడించింది. ఈ ఏడాది కేంద్రం బహూకరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో మహారాజ్ ఒకరు. ఆయనపై ఇలాంటి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. పశ్చిమబెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలోని భారత్ సేవాశ్రమ్ సంఘ బెల్డంగా యూనిట్ బాధ్యతలను కార్తీక్ మహారాజ్ నిర్వర్తిస్తున్నారు. ఆయనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆశ్రమంలోని పాఠశాలల్లో ఒకటైన చాణక్ ఆదివాసీ అబాసిక్ బాలికా విద్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని మహారాజ్ హామీ ఇచ్చారని, 2013 జనవరిలో తనకు పాఠశాల హాస్టల్‌లో వసతి కూడా కల్పించారని పేర్కొంది. త్వరలోనే ఉద్యోగం కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చి తనపై లైంగిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించింది. ప్రతిరోజు తనను ఆశ్రమం ఆవరణలో ఉన్న బిల్డింగ్ ఐదో అంతస్థులోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేవాడని ఫిర్యాదులో పేర్కొంది. లైంగిక దాడి కారణంగా 2013లోనే తాను గర్భవతి నయ్యానని, పాఠశాల సిబ్బందితో కలిసి కార్తీక్ మహారాజ్ తనను ఓ నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లి బలవంతంగా గర్భస్రావం చేయించాడని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత తనను ఉద్యోగంలోకి తీసుకోకుండా బయటకు పంపేశారని తెలిపింది. ఆ తర్వాత ఆశ్రమం నుంచి ఇద్దరు వ్యక్తులు వచ్చి తనను ఓ వాహనంలో ఎక్కించుకుని బెదిరించారని, మళ్లీ కార్తీక్ మహారాజ్‌తో మాట్లాడే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారని బాధితురాలు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసింది. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కాగా, బాధితురాలు చేసిన ఆరోపణలను కార్తీక్ మహారాజ్ ఖండించారు. ఇది తన పేరును, కీర్తిని కించపరచడానికి జరిగిన కుట్ర అని, కాలం అన్నింటికీ సమాధానం చెబుతుందని అన్నారు. తమ ఆశ్రమంలో ఎంతో మంది మహిళలు ఉన్నారని, వారందరినీ తాము తల్లులుగానే భావించి గౌరవిస్తామని పేర్కొన్నారు.

# సర్వీస్ ట్యాక్స్‌పై వెనక్కి తగ్గని కెనడా

## కెనడాతో వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్,జూన్28సమయజ్యోతి:**

కెనడా విధిస్తున్న డిజిటల్ సర్వీస్ ట్యాక్స్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈ డిజిటల్ సర్వీస్ ట్యాక్స్‌పై కెనడా వెనక్కి తగ్గకపోవడంతో ఆ దేశంతో అన్ని రకాల వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో సంచలన ప్రకటన చేశారు. 'కెనడాతో అన్ని రకాల వాణిజ్య చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నాం' అని ప్రకటించారు. కెనడలో డిజిటల్ సేవల పన్ను గతేడాది అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, కంపెనీలు మాత్రం ఈ ఏడాది జూన్ 30 నుంచి పన్ను చెల్లింపులు ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. ఈ చట్టం ప్రకారం.. కెనడాలో ఆన్‌లైన్ ద్వారా గణనీయమైన ఆదాయం అర్జించే పెద్ద డిజిటల్ కంపెనీలు తమ ఆదాయంపై 3 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ సేవలు, ఆన్‌లైన్ ప్రకటనలు, సోషల్ మీడియా సేవలు, వినియోగదారుల డేటా అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఈ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ విధానం యూఎస్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన పెద్ద పెద్ద టెక్ కంపెనీలు, ఇ-కామర్స్ ఎ÷-లాట్‌ఫామ్‌లపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. దీంతో అధ్యక్షుడు దీనిపై ప్రధానంగా దృష్టి సాధించారు. జూన్ 30 నుంచి ఈ కొత్త పన్నుల విధానం అమల్లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# జన్మతః పౌరసత్వం ఇక అందని ద్రాక్ష

## సుప్రీం తీర్పుతో...

## నెగ్గనున్న ట్రంప్ పంతం

**వాషింగ్టన్,జూన్28సమయజ్యోతి:**

జన్మతః అమెరికా పౌరసత్వ హక్కు వివాదంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పంతం నెగ్గనుంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడికి ఉండే అధికారాలను దేశ సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ విఫయంలో ట్రంప్ అధికారాల నిలిపివేతకు దిగువ న్యాయస్థానాల జడ్జిల తీర్పును సు ప్రీంకోర్టు పరిమితం చేసింది. అమెరికాలో జన్మించే నవజాత శిశువులకు స్వతహాసిద్ధంగా తక్షణం అమెరికా పౌరసత్వం కల్పించే విధానం ఇప్పటివరకూ అమలులో ఉంది. అయితే ఇది కుదరదని ట్రంప్ తమ రెండోసారి అధికార ఆరంభంలోనే ఆంక్షలకుదిగారు. దీనిపై మూడు రాష్ట్రాలు కోర్టుకువెళ్లాయి. అక్కడ ట్రంప్ అధికారాలకు బ్రేక్ పడింది. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు 6:3 తీర్పుతో దిగువ కోర్టుల ఆంక్షలను పరిమితం చేసింది. అధికారిక నిర్ణయాల అమలు విషయాల పరిశీలన తరువాత ఈ జడ్జిల తీర్పును పరిమితం చేశారు ఇంజెక్షన్‌లను నిలిపివేయాలనే ట్రంప్ అధికార యంత్రాంగ అభ్యర్థనను ఆమోదించింది. ఈ పరిణామంతో ఇకపై ఆయా రాష్ట్రాలలో కూడా జన్మతః పౌరసత్వ హక్కు సంపూర్తి అమలు సాధ్యం కాదు. పలు ఇతర అంశాల పరిధిలోనే నదజాత శిశువులకు సిటిజన్‌షిప్ బై బర్త్ స్థాయి కల్పిస్తారు.

# పూరి రథయాత్రలో తొక్కిసలాట

## వందలాది మందికి తీవ్ర గాయాలు

## వివిధ ఆస్పత్రల్లో వారికిచికిత్స

**భువనేశ్వర్,జూన్28సమయజ్యోతి:**

ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. ÷-షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# కోల్‌కతా ఘటనలో సెక్యూరిటీ గార్డు అరెస్ట్

## ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**కోల్‌కతా,జూన్28సమయజ్యోతి:**

దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న దక్షిణ కోల్‌కతా లా కాలేజీ సామూహిక అత్యాచార ఘటనలో పోలీసులు తాజాగా సెక్యూరిటీ గార్డును అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ముగ్గురని అరెస్ట్ చేశారు. అంతకుమునుపు, ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం, విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన సమయంలో సెక్యూరిటీ గార్డు ఆ పరిసరాల్లోనే ఉన్నాడు. నిందితుడి సూచనల మేరకు అతడు గార్డు రూమ్‌లో బాధితురాలిని ఒంటరిగా వదిలి వెళ్లిపోయాడు. సహాయం కోసం ఆమె పలుమార్లు వేడుకున్నా అతడు జోక్యం చేసుకోలేదు. ఈ ఘటన గురించి కాలేజీ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయడం సెక్యూరిటీ గార్డు బాధ్యత. కానీ అతడు ఇవేవీ చేయలేదని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయం సెక్యూరిటీ గార్డును ప్రశ్నించినప్పుడు స్పష్టమైందని అన్నారు. ఈ నేపథ్యంలో అతడిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. జూన్ 25న సెక్యూరిటీ గార్డు గదిలో నిందితురాలిపై కొన్ని గంటల పాటు లైంగిక దాడి జరిగింది. కాలేజీకి చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్ విభాగం మాజీ ప్రెసిడెంట్ మోనోజిత్ మిశ్రా ఈ దారుణానికి పాల్పడగా మిగతా ఇద్దరు అతడికి సహకరించారు. శుక్రవారం ఈ ఘటన వెలుగులోకి రావడంతో కలకలం రేగింది. కాలేజీ మెయిన్ గేట్‌ను లాక్ చేశాక, సెక్యూరిటీ గార్డును గది బయట కూర్చోబెట్టి తనపై దారుణానికి ఒడిగట్టారని బాధితురాలు పేర్కొన్నారు. సెక్యూరిటీ గార్డు అక్కడే ఉన్నా సాయం చేయలేదని తెలిపారు. ప్రధాన నిందితుడైన మోనోజిత్ మిశ్రాను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సహ నిందితులు జైబ్ అహ్మద్ (19), ప్రమిత్ ముఖర్జీని పోలీసులు గురువారం అరెస్టు చేశారు.




# కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్

## భారత్ బౌలింగ్ లైనప్‌పై మహ్మద్ షమీ ఆగ్రహం

ఇండియా- ఇంగ్లాడ్ ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఓటమితో స్టార్ట్ చేసింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో టీమ్ ఇండియా చిత్తుగా ఓడింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో 371 భారీ టార్గెట్‌ను కూడా భారత్ బౌలర్లు కాపాడుకోలేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ టార్గెట్ రీచ్ అయ్యేందుకు ఇంగ్లాండ్ బ్యాటర్లు 4.5 రన్ రేటుతో పరుగులు చేయడంగమనార్హం. భారత బౌలర్లు అవకాశాలు సృష్టించుకోవడంలో ఫెయిల్ అయ్యారు, చాలావిలువైన క్యాచ్‌లు డ్రాప్ చేసి నిరాశపరిచారు. తాజాగా మహ్మద్ షమీటీమ్ బౌలింగ్‌సమస్యలపై తన అభిప్రాయాలను షేర్ చేసుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రాఇంగ్లాండ్ తొలిఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే మిగిలిన బౌలింగ్‌యూనిట్ అతనికి సపోర్ట్‌ఇవ్వలేకపోయింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు చాలా ఈజీగా రన్స్ స్కోర్ చేశారు. బౌలర్లకుప్లానింగ్ లేదని, కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్ అయ్యారని షమీ ఎత్తి చూపాడు.ఇతర బౌలర్లు బుమ్రాతో మాట్లాడి అతని నుంచి నేర్చుకోవాలి.వారుకలిసి ప్లాన్ చేయాలి, బుమ్రాకు సపోర్ట్ ఇవ్వాలి. అతడికి సరిగ్గా సపోర్ట్ చేస్తే, మనంమ్యాచ్‌లు ఈజీగా గెలవగలం. ఈ మొదటి టెస్ట్ తర్వాత బౌలింగ్‌పై కొంత వర్క్ చేయాల్సిన అవసరం ఉంది.' అని మహ్మద్ షమీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ రెండోఇన్నింగ్స్‌లో చెరో రెండువికెట్లు తీసిన శార్దూల్ ఠాకూర్ , ప్రసిద్ధ్ కృష్ణను షమీప్రత్యేకంగా విమర్శించాడు. అయితేమ్యాచ్‌ను ప్రభావితం చేయడానికి వారి సహకారంచాలా ఆలస్యంగా అందిందని భావించాడు.'శార్దూల్ ఆ వికెట్లు తీసుకునే సమయానికి, మ్యాచ్ మన చేతుల్లో లేదు. కొత్త బంతితో వికెట్లుతీయడం చాలా కీలకం. కానీ మనంచాలా ఈజీగా పరుగులు ఇచ్చేశాం. అందుకే ఇంగ్లాండ్ గెలిచింది.' అని చెప్పాడు. ప్ర త్యర్థిపై ఒత్తిడి తీసుకురావడానికి, ఇండియాను మ్యాచ్‌లో టాప్‌లో ఉంచడానికి బుమ్రాకు ముఖ్యంగా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే మంచి సపోర్ట్ అందించాలని షమీ తెలిపాడు.ఈ సిరీస్‌లో భారత జట్టు మరిన్ని సవాళ్లను ఎదుర్కోనుంది. టీమ్ స్టార్ బౌలర్‌జస్ప్రీత్ బుమ్రా ఐదు టెస్ట్‌లలో మూడు మాత్రమే ఆడతాడు. ఇది ఇతర బౌలర్లపై అదనపుఒత్తిడిని కలిగిస్తుంది. స్క్వాడ్‌లో అర్షదీప్ సింగ్, ఆకాష్ దీప్ వంటి రిజర్వ్‌డ్ ప్లేయర్స్‌ఉన్నారు.కానీ వారు బుమ్రాను రీప్లేస్ చేయాలి, ఆ స్థాయిలో పర్ఫార్మ్ చేయాలి. ఇప్పుడు బుమ్రాకిరెండో టెస్ట్‌కి రెస్ట్ ఇచ్చారు. అతను లేకుండానే బర్మింగ్‌హామ్‌లో జులై 2న మొదలు కాబోతున్న రెండో టెస్ట్‌కి టీమ్ ఇండియా సిద్ధమవుతుంది. బుమ్రా లేకుండా భారత్ బౌలర్లు ఇంగ్లాండ్‌బ్యాటర్లను ఎలా అడ్డుకుంటారనే చర్చలు మొదలయ్యాయి. ఈ మ్యాచ్‌లో భారత్ ఆధిపత్యంచెలాయించడం కష్టమని కొందరు ఎక్స్‌పర్ట్స్ విశ్లేషణలు వినిపిస్తున్నారు. షమీ సూచించినట్లుపక్కా ప్లానింగ్, ఎగ్జిక్యూషన్ లేకపోతే ఇంగ్లాండ్‌పైగెలవడం అంత ఈజీ కాదు.

## అభిమాని కోసం టికెట్ కొనుగోలు చేసిన నీరజ్? చోప్రా




భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ప్రస్తుతం ఎన్?సీ క్లాసిక్ ఈవెంట్‌కు సిద్ధమవుతున్నాడు. జులై 5న బెంగళూరు వేదికగా ఈ ఈవెంట్ జరగనుంది. ఈ నేపథ్యంలో నీరజ్ తన మంచి మనసు చాటుకున్నాడు. ఓ అభిమాని కోరికను నెరవేర్చాడు. అతడికి ఈ ఈవెంట్ లైవ్? చూసే అవకాశాన్ని కల్పిం చాడు.తమిళనాడు కొయంబత్తూర్‌కు చెందిన రంజిత్ కుమార్ అనే వ్యక్తికి నీరజ్ అంటే చాలా అభిమానం. అయితే భారత్ వేదికగా తొలిసారి జరగనున్న ఎన్‌సీ క్లాసిక్ టోర్నీని అతడు ఎలాగైనా లైవ్?లో చూడాలని ఆశపడ్డాడు. దీంతో 'ఎవరైనా రూ.2000 స్పాన్సర్ చేసినట్లైతే, బెంగళూరు వెళ్లి ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్? చూస్తాను' అని రంజిత్ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు. అయితే దీనికి ఏకంగా ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్? నీరజ్ చోప్రానే స్పందించాడు. 'అతడి కోసం సొంత ఖర్చులతో ఈ ఈవెంట్? చూసేందుకు ఏర్పాట్లు చేశాడు. 'హాయ్ రంజిత్, మీకు వీవీఐపీ అనుభవంతో ఎన్‌సీ క్లాసిక్ టోర్నీ చూసే అవకాశం కలగనుంది. ఈ బెంగళూరు ట్రిప్ ఖర్చు నాదే. అంతేకాదు నాకు 90 మీటర్ల దూరంలోనే మీ బస ఉంటుంది. త్వరలోనే కలుద్దాం' అని నీరజ్ అన్నాడు. దీంతో నీరజ్ మనసు బంగారం అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. కాగా, ఈ ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్? గత మే నెలలో 24 తేదీనే జరగాల్సి ఉంది. అయితే భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీ వాయిదా పడింది. ఇక జూలై 4న ఈ టోర్నీని నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో నీరజ్?తో పాటు థామస్ రోలర్ (జర్మనీ), అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా) లాంటి స్టార్లు పోటీ పడుతున్నారు.రీసెంట్?గా నీరజ్ చోప్రా పారిస్ డైమండ్ లీగ్ విజేతగా నిలిచాడు. ఈ ఈవెంట్?లో నీరజ్ 88.16 మీటర్లు దూరం జావెలిన్ విసిరి అద్భుత విజయం సాధించాడు. జర్మనీకి చెందిన వెబర్ జులియన్ (87.88 మీటర్లు), బ్రెజిల్?కు చెందిన ద సిల్వ లూయిజ్ మౌరికో (86.62) తర్వాత స్థానాల్లో నిలిచారు.




# రెండవ మ్యాచ్‌కు భారత జట్టు రెడీ

## బర్మింగ్‌హామ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్

### శుభ్‌మాన్ గిల్ ను ఊరిస్తున్న రికార్డ్..!!

శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో టీం ఇండియా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ సిరీస్ ఐదు మ్యాచ్‌ల సిరీస్, కాబట్టి తిరిగి పునరాగమనం చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేము. జూలై 2 నుండి బర్మింగ్‌హామ్‌లో జరగనున్న రెండవ మ్యాచ్‌కు భారత జట్టు ఇప్పుడు సిద్ధమవుతోంది. అయితే ఈ రెండవ టెస్టులో శుభ్‌మాన్ గిల్‌కు చక్కటి అవకాశం ఉంది. ఒకవేళ అదే గనుక జరిగినట్లయితే...అతని పేరు చరిత్ర పుటల్లో నమోదు అవుతుంది. ఎందుకంటే భారత జట్టు ఇప్పటివరకు బర్మింగ్‌హామ్‌లో 8 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. కానీ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. టీమ్ ఇండియా ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. భారత జట్టు 1967లో తొలిసారి బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ ఆడింది. అప్పటి నుండి చాలా మంది కెప్టెన్లు వచ్చారు..వెళ్లారు. కానీ బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలవాలనే కల నెరవేరలేదు. కానీ శుభ్‌మాన్ గిల్‌కు బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచే అవకాశం ఉంది. బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు క్రియేట్ చేయగలడా అనేది చూడాల్సిందే. బర్మింగ్‌హామ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించిన ఆటగాళ్ల పేర్ల గురించి తెలుసుకుంటే.. అజిత్ వాడేకర్, ఎస్ వెంకటరాఘవన్, మన్సూర్ అలీ ఖాన్ పటౌడి, కపిల్ దేవ్, మహ్మద్ అజారుద్దీన్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరందరూ ఒకే ఒక్క మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించారు. కానీ ఒక విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయారు. ఆగస్టు వరకు భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. కానీ తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత టీమ్ ఇండియా కాస్త వెనుకబడి ఉంది. రెండో మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు ఉంటాయి. జోఫ్రా ఆర్చర్ తిరిగి వస్తున్నట్లు ఇంగ్లాండ్ ప్రకటించింది. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత అతను టెస్ట్ కోసం మైదానంలోకి దిగబోతున్నాడు. తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కఠినమైన పోరాటం జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.




# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా..


## రెండో ప్లేస్? దక్కించుకున్న ఇంగ్లాండ్ -ఐదో స్థానంలో కొనసాగుతోన్న టీమ్ఇండియా

## వరల్డ్ టెస్టు ఛాంపియన్?షిప్ ర్యాంకులు విడుదల-చరిత్ర సృష్టించిన ట్రావిస్ హెడ్

2027 వరల్డ్ టెస్టు ఛాంపియన్?షిప్ సైకిల్? పాయింట్ల టేబుల్ వచ్చేసింది. కొత్త సైకిల్?కు సంబంధించిన పాయింట్స్ టేబుల్?ను ఐసీసీ శనివారం విడుదల చేసింది. ఇందులో ఆస్ట్రేలియా 100 పాయింట్ పర్సెంటేజీతో అగ్రస్థానంలో ఉండగా, అంతే పర్సెంటేజీతో ఇంగ్లాండ్ రెండో ప్లేస్? దక్కించుకుంది. శ్రీలంక, బంగ్లాందేశ్ ఆ తర్వాత వరుస స్థానాల్లో ఉన్నాయి.ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న టీమ్ఇండియా ఇటీవల తొలి టెస్టులో ఓడింది. దీంతో ఒక మ్యాచ్? ఆడిన భారత్ ఇంకా పాయింట్ల ఖాతా తెరవలేదు. సున్నా పాయింట్ పర్సెంటేజీతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికే ఓ మ్యాచ్ ఆడినందున టీమ్ఇండియా ఐదో స్థానంలో కొనసాగుతోంది.ఇక 2025-27 డబ్ల్యూటీసీ సైకిల్ ఇటీవల ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇంగ్లాండ్?తో భారత్ ఐదు మ్యాచ్?ల సిరీస్?లో పోటీ పడుతోంది. మరోవైపు ఆస్ట్రేలియా- వెస్టిండీస్, శ్రీలంక- బంగ్లాదేశ్ టెస్టు సిరీస్?ల్లో వేర్వేరుగా తలపడుతున్నాయి. ఈ డబ్ల్యూటీసీ సైకిల్?లో ఆసీస్, ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్ పాయింట్ల ఖాతా తెరిచాయి. ఆస్ట్రేలియా ప్రస్తుతం వెస్టిండీస్?తో టెస్టు సిరీస్ ఆడుతోంది. తొలి టెస్టులో 159 పరుగుల తేడాతో ఆసీస్ నెగ్గింది. ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 10 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న తొలి ఆటగాడిగా నిలిచాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 50 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. ఇప్పటి వరకు 10 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్స్ అందుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో ట్రావిస్ హెడ్(59, 61) హాఫ్ సెంచరీలతో రాణించి ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.ఈ మ్యాచ్‌లో ఆసీస్ 159 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ పెంచాలనే ఉద్దేశంతో ఐసీసీ 2019లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించింది. ట్రావిస్ హెడ్ 50 మ్యాచ్‌లు ఆడి 3,233 పరుగులు చేశాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో నిలిచాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్న జాబితాలో ట్రావిస్ హెడ్(10) తర్వాత బెన్ స్టోక్స్(5), జోరూట్(5), హ్యారీ బ్రూక్(4) ఉన్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అనంతరం వెస్టిండీస్ 190 పరుగులు చేసింది. 10 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(61), బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు. షమర్ జోసెఫ్(5/87) ఐదు వికెట్లు పడగొట్టాడు.ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. షమార్ జోసెఫ్(44) టాప్ స్కోరర్‌గా నిలవగా.. జస్టిన్ గ్రీవ్స్(38), జాన్ క్యాంప్‌బెల్(23), కీసే కార్టీ(20) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. అయితే ఈ మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లో హాఫ్ సెంచరీలు నమోదు చేసిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్.. జూలై 3 నుంచి ప్రారంభం కానుంది.

# విజ్జూ..నిన్ను గర్వపడేలా చేస్తా

## మైసాపై నటి రష్మిక ఆసక్తికర పోస్ట్



విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్ ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమె చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగాఅనిపిస్తోంది. ఈ సినిమాలో వయోలెంటిక్‌పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు తెలుస్తోంది.

# హరిహరవీరమల్లు ఆలస్యం.. అభిమానుల్లో అసహనం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతొ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్స్ట్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్‌లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.




# పూర్తిస్థాయి దర్శకత్వం వహించలే..

## అప్పుడు నటనను వదిలేస్తానన్న అమీర్

'సితారే జమీన్ పర్' అంటూ ప్రేక్షకుల ముందుకువచ్చి మనసులను కదిలించారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ సినిమా విజయం తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అలాగే దర్శకత్వం వైపు వెళ్లకపోవడానికి గల కారణాన్ని వివరించారు. ఆమిర్‌ఖాన్ దర్శకత్వం వహించిన ఏకైక సినిమా 'తారే జమీన్ పర్'. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని ఆయనకు పేరు తెచ్చిన ఆ సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహించలేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. 'పూర్తిగా దర్శకుడిగా మారకపోవడానికి ఏకైక కారణం నటనపై నాకున్న ఇష్టమే. ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ నేను దర్శకత్వం వైపు వెళ్తే నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని నేను చేయలేను. కాబట్టి నటన మానేస్తాను. 'తారే జమీన్ పర్'కు కూడా అనుకోని పరిస్థితుల్లో దర్శకత్వం వహించాను. అప్పుడు నేనున్న పరిస్థితులు అలా ప్రేరేపించాయి' అని చెప్పారు. ఇక లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తాను నటించేది సూపర్ హీరో సినిమా అని ఆమిర్ తెలిపారు. 'లోకేశ్ ఎంతో ప్రతిభావంతుడు ఆయనతో కలిసి వర్క్ చేసేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లడానికి సమయం పడుతుంది. నేను రాజ్‌కుమార్ హిరాణీ సినిమా పూర్తిచేశాక ఇందులో నటిస్తాను. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో దీన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి' అని చెప్పారు. ఇక ఆమిర్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'సితారే జమీన్ పర్' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము కూడా దీన్ని వీక్షించి ప్రశంసించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆమె కోసం ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. మానసిక దివ్యాంగులు తమకున్న సమస్యను అధిగమించి ఎలాంటి విజయాన్ని అందుకున్నారన్నది ఇందులో హృద్యంగా చూపించారు.

# డిమాండ్ పెంచేసిన శ్రీలీల

పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷-లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి. అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.






# హిట్ టాక్‌లో కన్నప్ప మూవీ

మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమా ఎట్టకేలకు నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. కొన్నిసార్లు వాయిదా పడిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి పాజిటివ్ టాక్ సంపాదించింది. సినిమా బాలేదని అనే వాళ్లు ఉన్నా సరే, ఎక్కువ శాతం మాత్రం సినిమా బాగుందని అంటున్నారు. అయితే ఈ సినిమా టీం మాత్రం ఒక ఆసక్తికరమైన పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది. నిజానికి ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులు కూడా థియేటర్లకు వెళ్లి చూడాలనుకుంటున్నారు. చాలామంది చూస్తున్నారు. అయితే ఏకంగా మొదటి రోజే ఇండస్ట్రీ హిట్ కన్నప్ప అంటూ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఒక్క రోజులోనే ఇండస్ట్రీ హిట్ స్టేటస్ సాధించిన ఘనత ఈ సినిమాకే దక్కుతుంది అంటూ సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అప్పటివరకు ఉన్న హిట్ సినిమా రికార్డులను ఈ సినిమా తిరగరాసి అత్యధిక కలెక్షన్లు రాబడితే దాన్ని ఇండస్ట్రీ హిట్ అని అభివర్ణిస్తారు. కానీ మంచు విష్ణు సినిమా టీం ఏమని ఆలోచించిందో తెలియదు, కానీ ఏకంగా రెండవ రోజు ఇలా రికార్డు స్థాయిలో ఇండస్ట్రీ హిట్ పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685